# మనం
# ఖమ్మం
# భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | శుక్రవారం | 24 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 22




## ఆర్‌టిసి డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

### పరిస్థితి విషమం



**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం బ్యూరో):** భద్రాచలం డిపో కి చెందిన ఆర్‌టిసి డ్రైవర్ లింగా రెడ్డి 825862) ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆర్‌టిసి సమ్మె పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆయన ఖమ్మంలోని తన నివాసంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభ్వుం హయాంలో ఆర్‌టిసి కార్మికుల సమ్మె జరిగిన కాలంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ 2019 అక్టోబర్ 12న ఖమ్మంలోని తన స్వగృహంలో డ్రైవర్ డి.శ్రీనివాసరెడ్డి తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరుసటి రోజు మృతిచెందాడు. మళ్లీ తాజాగా ఖమ్మంలో భద్రాచలం డిపోకి చెందిన డ్రైవర్ లింగా రెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

# కమ్యూనిస్టులు భూములు పంచితే...
# నేటి పాలకులు గుంజుకుంటున్నరు...





- రామ్ జీ చట్టం బోగస్... ట్రేడ్ ఒప్పందాలు దేశానికే ప్రమాదకరం
- విదేశాంగ విధానంలో మోడీ సర్కారు విఫలం
- 20 శాతం ధనిక రైతుల చేతుల్లో 80 శాతం భూములు
- గ్రామీణ భారతంలో అసమానతలు పెరగడం ఆందోళనకరం
- భూ సంస్కరణలు జరగాల్సిందే
- బీజేపీని ఎదుర్కొనేందుకు ఐక్యసంఘటనా పోరాటాలు అత్యావశ్యకం
- అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు అశోక్ దావలె

వివరాలు 11లో

# పొంగులేటి ప్రజాదర్బార్



- 25న రాయిగూడెంలో శ్రీకారం
- ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం..
- క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం
- కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం బ్యూరో):** 'ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన' అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు.

**అధికారులంతా ఒకే చోట..**

ఈ ప్రజా దర్బార్లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, 2లో..

# ఇస్కాన్ టెంపుల్‌కు కేబినేట్ ఆమోదం

- రఘునాథపాలెంలో సుమారు 5 ఎకరాల కేటాయింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషికి ఫలితం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు
- రూపుదిద్దుకుంటున్న సమగ్ర సేవా-సాంస్కృతిక వేదిక



ఖమ్మం జిల్లా కేంద్రంలో ఇస్కాన్ సొసైటీ ద్వారా శ్రీ బలరామకృష్ణ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రఘునాథపాలెం గ్రామం మండలం పరిధిలో సుమారు 4 ఎకరాలు 30 గుంటల ప్రభుత్వ భూమిని ఇస్కాన్ సొసైటీకి కేటాయిస్తూ గురువారం మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం ద్వారా ఖమ్మంలో ఆధ్యాత్మిక- సాంస్కృతిక సేవా కేంద్రం ఏర్పాటు దిశగా ముందడుగు పడింది. వివరాలు 19లో...

# 'రఘురాం' సంకల్పం..
# పల్లెల్లో వికాసం



- రూ.8.50 కోట్లతో గ్రామాల రూపురేఖల మార్పునకు ఎంపీ కృషి
- ఉపాధి హామీ నిధులతో మౌలిక వసతుల వెల్లువ
- నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యతగా పూర్తి చేయాలి
- ఉన్నతాధికారులకు రామసహాయం ఆదేశాలు

2లో

# ‘రఘురాం’ సంకల్పం.. పల్లెల్లో వికాసం

**– రూ.8.50 కోట్లతో గ్రామాల రూపురేఖల మార్పునకు ఎంపీ కృషి**
**– ఉపాధి హామీ నిధులతో మౌలిక వసతుల వెల్లువ**
**– నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యతగా పూర్తి చేయాలి**
**– ఉన్నతాధికారులకు రామసహాయం ఆదేశాలు**



**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం బ్యూరో):** జిల్లాలో పల్లె సీమలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ 2025–26 నిధుల ద్వారా జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కోసం విశేష కృషి చేస్తున్నారు. రూ.8.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో 199 పనులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్ర వేస్తున్నారు.

**– సింగరేణి మండలానికి సింహభాగం..**

ఈ నిధుల కేటాయింపులో ఎంపీ రఘురాం రెడ్డి సింగరేణి (కారేపల్లి) మండలానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ ఒక్క మండలానికే రూ.152.50 లక్షల నిధులను కేటాయించారు. ఇక్కడ మొత్తం 34 అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా మండలంలోని గ్రామాల రూపురేఖలను మార్చేందుకు ఆయన భారీగా నిధులు వెచ్చించారు.

**– మండలాల వారీగా నిధులు, పనుల వివరాలు ఇలా..**

జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధికి సమానంగా నిధులు పంపిణీ చేస్తూ ఎంపీ చొరవ చూపారు. తల్లాడ మండలానికి రూ.95 లక్షలు (23 పనులు), బోనకల్ మండలానికి రూ.78.50 లక్షలు (18 పనులు), కల్లూరుకు రూ.58.50 లక్షలు (15 పనులు), ముదిగొండకు రూ.53.50 లక్షలు (12 పనులు), చింతకాని మండలానికి రూ.50 లక్షలు (13 పనులు) మంజూరు చేశారు. అలాగే రఘునాథపాలెం మండలానికి రూ.42 లక్షలు (9 పనులు), వైరాకు రూ.40.50 లక్షలు (11 పనులు), కొణిజర్లకు రూ.35 లక్షలు (10 పనులు), మధిరకు రూ.22.50 లక్షలు (6 పనులు), సత్తుపల్లికి రూ.22 లక్షలు (7 పనులు) కేటాయించారు. వీటితో పాటు ఎన్కూరుకు రూ.16 లక్షలు (4 పనులు), వేంసూరుకు రూ.15 లక్షలు (4 పనులు), తిరుమలాయపాలెం మండలానికి రూ.13 లక్షలు (3 పనులు), ఎర్రుపాలెంకు రూ.12.50 లక్షలు (3 పనులు), ఖమ్మం రూరల్కు రూ.10 లక్షలు (2 పనులు), పెనుబల్లి మండలానికి రూ.9.50 లక్షల (2 పనులు) నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.

**– రూ. 1.50 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో..**

ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు సంబంధించి రూ.1,00,50,000నిధులతో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టగా..అభివృద్ధి పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయి.

**– నిరంతరం పర్యవేక్షించాలంటూ ఎంపీ ఆదేశాలు**

మంజూరైన 199 పనుల్లో ఇప్పటికే 157 పనులకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ప్రస్తుతం 43 పనులు శరవేగంగా పురోగతిలో ఉండగా, 51 పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయి. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా వంద శాతం పనులు పూర్తి కావాలని ఎంపీ రఘురాం రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిని ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుండటంతో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతోంది. ఎంపీ ప్రత్యేక కృషి పట్ల సర్పంచ్ లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు సంక్షేమం

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్**

**రఘునాథపాలెం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు సంక్షేమం మనీ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల తనయుడు తుమ్మల యుగేందర్ అన్నారు. రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా,ఆయనప్రజలనుఉద్దేశించిమాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చుకునే విధంగా,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని ఆయన తెలియజేశారు. గ్రామంలో అర్హులు ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్ , బూడిదంపాడు గ్రామ సర్పంచ్ కూరపాటి విజయ్ కుమార్, తాతా రఘురాం, దేవ్ సింగ్, రాము, మంగీలాల్, మంచుకొండ రైతు సంఘం అధ్యక్షులు భూక్యభద్రు నాయక్ యువజన నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా బిఆర్ఎస్....

**నేడు ఖమ్మం లో రైతు మహాధర్నా..**

**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి మొక్కజొన్న పంటలను తక్షణం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, రైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై, వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులతో రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన లేదని మొక్కజొన్న ధాన్యం కొనుగోలు లో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతాంగం సమస్యల పట్ల ప్రభుత్వ అలసత్వవైఖరి ని ఎండగట్టడమే ఈ మహాధర్నా ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం, మొక్కజొన్న పంటలు అమ్ముకోలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం, మద్దతు ధర కల్పించడంలో విఫలం చెందడం వల్ల రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారనీ ఆయన విమర్శించారు. రైతుల కష్టార్జితానికి సరైన ప్రతిఫలం అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు మహా ధర్నా 24వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 1:00 వరకు జరుగుతుందని, ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి రైతులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు మరియు రైతు నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్ శుభాకాంక్షలు



**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** గురుకుల పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరాన్ని క్రమశిక్షణతో విజయవంతంగా పూర్తి చేసి వేసవి సెలవులకు వెళ్తున్న విద్యార్థులకు ఖమ్మం జిల్లా స్వేరో నెట్వర్క్ శుభాకాంక్షలు తెలిపింది. గురుకులాల్లో విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటూ నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యం, సమగ్ర సంరక్షణ అందిస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, కొత్త లక్ష్యాలతో తిరిగి చదువులకు సిద్ధం కావాలని సూచించింది.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని స్వేరో నెట్వర్క్ అధ్యక్షుడు శ్రీకాంత్ స్వేరో, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ స్వేరో మరియు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# పొంగులేటి ప్రజాదర్బార్

**(మొదటి పేజీ తరువాయి)**

స్థానిక మౌలిక సదుపాయాల వరకు.. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం.

– రాయిగూడెం, సుబ్లేడుల్లో తొలి అడుగు

ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు.

మధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు.

‘తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను‘ అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# కాంగ్రెస్ కుట్రల కోటలు బద్ధలు

## – హైకోర్టు తీర్పుతో కేసీఆర్ పవిత్రత మరోసారి నిరూపితం
## – బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం బ్యూరో):** తెలంగాణ సాధకుడు, అపర భగీరథుడు కేసీఆర్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక, అబద్ధపు విచారణ కమిషన్లతో బద్నాం చేయాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి న్యాయస్థానం సాక్షిగా గట్టి చెంపదెబ్బ తగిలిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఘాటుగా విమర్శించారు. ఖమ్మం తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ వైఫల్యాలను, రేవంత్ రెడ్డి కుట్రలను ఎండగట్టారు.'తెలంగాణ అంటేనే ఒక పోరాటం. ఆంధ్రా పాలకుల అణచివేతలో, ఆత్మగౌరవం కోల్పోయి బతుకుతున్న తెలంగాణ సమాజానికి 'జై తెలంగాణ' అనే నినాదంతో ప్రాణం పోసిన గొప్ప నాయకుడు కేసీఆర్. ప్రతి తెలంగాణ బిడ్డ గుండెల్లో ఉద్యమ సెగను రగిలించి, ఢిల్లీ పీఠాన్ని కదిలించి స్వరాష్ట్రాన్ని సాధించిన చరిత్ర ఆయనది. కేసీఆర్ ఒక వ్యక్తి కాదు.. ఆయన తెలంగాణ పునర్నిర్మాణానికి పునాది.''గత 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో ఫ్లోరోసిస్ రక్కసి వల్ల వేల మంది జీవితాలు చితికిపోయాయి. కాళ్ళు వంకరపోయి, యవ్వనంలోనే ముసలివారిగా మారి, పెళ్లిళ్లు కూడా కాక నరకం అనుభవించిన పరిస్థితిని అందరూ చూశారు. ఆనాడు 'గాడిద పండ్లు తోమిన' కాంగ్రెస్ నేతలు నేడు ప్రాజెక్టులపై మాట్లాడుతుంటే సిగ్గుగా ఉందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా నీరు అందించి, ఫ్లోరోసిస్ ను తరిమికొట్టి తెలంగాణ ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. ''ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరంను కేవలం మూడేళ్లలో పూర్తి చేసి, పచ్చని పంటలతో తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం. మేడిగడ్డ పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే, దానిని సాకుగా చూపి 'కూలేశ్వరం' అంటూ విషప్రచారం చేశారు. నీటిని నిల్వ చేసే తెలివి లేక, మేడిగడ్డ గేట్లు ఎత్తి నీటిని సముద్రం పాలు చేసి, ఇవాళ నీటి కరువు తెచ్చిన ద్రోహి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఇప్పుడు నిపుణుల కమిటీలే చెబుతున్నాయి.. కాళేశ్వరం లేకపోతే తెలంగాణకు గతే లేదని!''జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ అయినా, జస్టిస్ ఘోష్ కమిషన్ అయినా.. కేవలం కేసీఆర్‌ని, హరీష్ రావుని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా ఏర్పాటు చేశారు. 1952 విచారణ చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం కనీసం నోటీసులు ఇవ్వకుండా, నిందితుల పక్షం వినకుండా ఏకపక్షంగా నివేదికలు సిద్ధం చేయడం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించిందన్నారు. రాజకీయ లబ్ధి కోసం మాజీ న్యాయమూర్తులను సైతం పావులుగా వాడుకుంటున్న రేవంత్ రెడ్డి తీరుకు హైకోర్టు తీర్పు ఒక గుణపాఠమన్నారు. ''రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు కావస్తున్నా రైతులకు దిక్కులేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయింది, బస్తాల్లేవు, లారీల్లేవు, చివరకు రైతుల చేతికి డబ్బులు వచ్చే పరిస్థితి లేదు. రైతాంగాన్ని నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ''ఉద్యమ సమయంలో తెలంగాణ బిడ్డలపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరం. ఈయనకు పాలన కంటే బూతులు మాట్లాడటం, పక్క రాష్ట్రాల పాలకులతో చీకటి ఒప్పందాలు చేసుకోవడంపైనే ఎక్కువ ఆసక్తి ఉందన్నారు. కేసీఆర్ సూర్యుడి లాంటి వారు, ఆయనపై ఉమ్మేయాలని చూస్తే అది మీ మొహం మీదనే పడుతుంది. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ పేరు శాశ్వతం.''నిన్నటి హైకోర్టు తీర్పును బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా కమిటీ మనస్పూర్తిగా స్వాగతిస్తోందన్నారు. కుట్రలు, కుతంత్రాలు ఎన్ని చేసినా అంతిమంగా ధర్మమే గెలుస్తుందన్నారు. తెలంగాణను కాపాడగలిగే ఏకైక శక్తి కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ రాజకీయ వేధింపులపై ప్రజల్లోకి వెళ్లి నిలదీస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనార్టీ నాయకులను తాజుద్దీన్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ఈదుల రాజేష్, బెల్లంకొండ గోపి, నాయకులు మహమ్మద్ రఫీ, కృష్ణ ప్రసాద్, పోలిపాంగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం



ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాథపాలెం



## ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఆర్టీసీ నూతన బస్టాండ్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. స్థానిక పరిస్థితులపై ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. బందోబస్తులో వున్న పోలీస్, అధికారులు సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్టీసీ జేఏసీ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో పోలీస్ రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అదేవిదంగా ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) ప్రభుత్వ అస్తులకు నష్టం కలిగించడం, ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తికి ఆదేశించారు.

## 25 నుండి జెవివి సమ్మర్ క్యాంప్

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఈ నెల 25 నుండి 30వ తేదీ వరకు ఎన్ఎస్పి క్యాంపు లోని నిర్మల్ హృదయ్ స్కూలులో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్, కే.రామారావు, ట్రెజరర్ టి.శివన్నారాయణ, క్యాంప్ ఇంచార్జ్ ఎస్‌వి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు క్యాంప్ జరుగుతుందని తెలిపారు. 25న డ్రాయింగ్, 26న చేతిరాత, 27న సైన్స్, 28న లాంగ్వేజ్, 29న పాటలు, 30 మ్యాజిక్ పై శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ క్యాంప్‌లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో 'త్రివేణి' విద్యార్థుల విజయ దుందుభి

**ఖమ్మం, ఏప్రిల్ 22(మనం న్యూస్):** ఖమ్మం పట్టణంలోని త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఆర్ఎఫ్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో పలు ర్యాంకులను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ర్యాంకు సాధించిన వారిలో పదవ తరగతికి చెందిన దేవి వెంకట సాయి, 9వ తరగతి చెందిన అఖిల్, ఎనిమిదవ తరగతికి చెందిన లావణ్య శ్రీ, ఏడవ తరగతికి చెందిన కృష్ణ తేజ, ఐదో తరగతి చెందిన నందన్ మూడో తరగతి చెందిన కనిష్క, షోహత లను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇలాంటి టాలెంట్ టెస్టులలో ఎప్పుడు ముందుంటారని, విద్యార్థులు ర్యాంకర్లే కాదు సుగుణాల బ్యాంకర్లు అని కొనియాడారు. ర్యాంకులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ఈనెల 29వ తారీకున, మాదాపూర్ హైదరాబాద్‌లో శిల్ప కళావేదికలో సన్మానించనున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభ పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ఈ ర్యాంకుల సాధనకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని, మరియూ యాజమాన్యాన్ని కొనియాడారు.ఇట్టి సమావేశంలో సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.



### విద్యా రంగానికి సేవలకు గాను
# కాటేపల్లి నవీన్ బాబుకు సన్మానం



**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** జేఎన్టీయూ పాలక మండలి సభ్యునిగా నియమితులైన ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబుని వివిధ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విద్యారంగంలో చేసిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. ఎం. అరుణ్, మాజీ సైనిక ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు హనుమంతరావు, హెచ్డబ్ల్యూఓల ఫోరం జిల్లా అధ్యక్షులు దళితరత్న కోటపాటి రుక్మారావు, హైకోర్టు అడ్వకేట్ నాళ్ళ భానుచందర్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ లెక్చరర్ వడిగా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు విద్యా రంగంలో విశేష కృషి చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. జేఎన్టీయూ పాలక మండలిలో ఆయన నియామకం విద్యా వ్యవస్థకు మరింత బలాన్ని చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ, డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు నియామకం సంస్థకు గర్వకారణమని తెలిపారు. ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన కృషి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు విద్యా రంగంపై ఉన్న అంకితభావం, నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు. ఆయన నాయకత్వంలో నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యా ప్రమాణాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## రైతాంగ సమస్యలపై ఖమ్మం కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయండి

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 23 (మనం న్యూస్)** రైతు అన్నదాతకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపు మేరకు మరియు పాలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్చార్జి కందాల ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఏప్రిల్ 24న శుక్రవారం ఉదయం 9:00 నుంచి.మహా ధర్నా కార్యక్రమం జరుగుతుందని రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి, మొక్కజొన్న పంటలను తక్షణం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ, రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ మహా ధర్నా నిర్వహించబడుతుందని తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామపంచాయతీ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, రైతాంగం, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు అందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న కోరారు

## పాలేరు జలాశయం వద్ద సూర్యాపేట జిల్లా వాసి బలవన్మరణం



**కూసుమంచి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** కూసుమంచి మండలం, పాలేరు జలాశయం ఫాలింగ్ గేట్ల వద్ద సూర్యాపేట జిల్లా మోతి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ పాషా (45) అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు.. వేపచెట్టుకు తాడుతో ఉరి బిగించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం చేపల పెట్టేందుకు వెళ్లిన మత్స్యకారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నేలకొండపల్లి మార్చురీకి తరలించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



**కూసుమంచి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** నియోజకవర్గ పరిధిలోని లింగరాం తండాలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాలు - అన్నదాన ప్రారంభం ఈ కార్యక్రమానికి వడ్త్యా బాలకృష్ణ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, వారు అన్నదానాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుంటారని కొనియాడారు. కందాళ ఉపేందర్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ఆ ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలు వారిపై ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ కోరుకున్నారు





సిండికేట్ గాళ్ల అక్రమ సంపాదన కోసం

# బెల్ట్ దందా..!

### ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మకాలు
### కిరాణా షాపుల్లోనూ కావాల్సిన బ్రాండ్లు అందుబాటులో

**చోద్యం చూస్తున్న అధికారులు**

**అనుమానాలు వ్యక్తం**

**ప్రైవేట్ సైన్యంతో బెల్ట్ షాపులపై రైడింగ్**

**రోడ్డు పక్కనే వైన్ షాపులు ప్రమాదాలకు కారణం**

**వైన్ షాపులు తరలించాలని ప్రజల గళం**








**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలంలో బెల్ట్ షాపుల అడ్డుగోలు మద్యం విక్రయాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా వ్యాపారులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఉన్న ఐదు వైన్ షాపుల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి అక్రమ సంపాదననే లక్ష్యంగా వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మద్యం వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు**

వైన్ షాపుల నిర్వాహకులు కస్టమర్లకు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ మాత్రమే వస్తుందని, బెల్ట్ షాపులకు సరఫరా చేస్తే అధిక లాభాలు వస్తాయని భావిస్తూ ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నారని సమాచారం. డిమాండ్ ఉన్న బ్రాండ్లను బెల్ట్ షాపులకు తరలిస్తూ ఒక్కో సీసాపై రూ.15 నుంచి రూ.20 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. ఇక బెల్ట్ షాపుల నిర్వాహకులు మరో రూ.20 నుంచి రూ.40 వరకు జోడించి అమ్మకాలు జరుపుతున్నారు.

వైన్ షాపులకు వచ్చే కస్టమర్లకు కోరిన బ్రాండ్లు లేవని చెప్పి ఇతర బ్రాండ్లను బలవంతంగా ఇవ్వడం వల్ల వివాదాలు తలెత్తుతున్నాయి. కొన్నిసార్లు గొడవలు వరకు వెళ్లిన ఘటనలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

**కిరాణా షాపుల్లోనూ మద్యం విక్రయాలు**

మండలంలో సుమారు 250 నుంచి 300 వరకు బెల్ట్ షాపులు ఉన్నట్లు అంచనా. పేరుకే కిరాణా షాపులుగా కనిపిస్తున్న ఈ దుకాణాల్లో లోపల మాత్రం మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు నిర్వాహకులు సొంత ఇళ్లలోనే పెద్ద ఫ్రిజ్‌లు ఏర్పాటు చేసి మద్యం నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇలాంటి బెల్ట్ షాపులు నివాస ప్రాంతాల్లో ఉండటంతో మద్యం సేవించిన వారు రాత్రివేళల్లో గొడవలు సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.

**ప్రైవేట్ సైన్యంతో రైడింగ్**

వైన్ షాపుల యజమానులు యూనిఫామ్ లేని ప్రైవేట్ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని, అనుమానం వచ్చిన బెల్ట్ షాపులపై రైడింగ్ పేరుతో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంట్లో మహిళలు, పిల్లలు ఉన్నా పట్టించుకోకుండా ఇళ్లలోకి చొరబడి హంగామా సృష్టిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. బాధితులు పోలీసులను ఆశ్రయించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**రోడ్డు పక్కనే వైన్ షాపులు ప్రమాదాలకు దారి**

మహబూబాబాద్ వెళ్లే రహదారిపై నాయుడుపేట బైపాస్ వద్ద పల్లెగూడెం శ్రీ ఆంజనేయ స్వామి గుడి రద్దీ ప్రాంతంలో ఉన్న వైన్ షాపుల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయాల పాలయ్యారు.... అక్రమ మద్యం దందాపై విచారణ డిమాండ్ రోడ్డు పక్క వైన్ షాపులు తరలించాలని ప్రజల గళం మండలంలోని అక్రమ మద్యం వ్యాపారంపై పూర్తి విచారణ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సిండికేట్ వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరల అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా జరుగుతోందో దర్యాప్తు చేయాలని అంటున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న వైన్ షాపులను వెంటనే తరలించాలని కోరుతున్నారు.

## శుద్ధ వాగు తండాలో బొడ్రాయి మహోత్సవాలకు హాజరైన బిఆర్ఎస్ శ్రేణులు



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 23 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండలం సుద్దవాగు తండా గ్రామం లో నిర్వహించిన బొడ్రాయి మహోత్సవ కార్యక్రమానికి హాజరై, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తనంతరం ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరైన తిరుమలాయపాలెం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ భాషబోయిన వీరన్న

**ఇస్లావత్ తండాలో**

తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ ఇస్లావత్ సక్రాం కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ మాజీ డైరెక్టర్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ తిరుమలాయపాలెం చావా వేణుగోపాల్ కృష్ణ గోల్ తండా ఉపసర్పంచ్ షేక్ చందు, మాజీ సర్పంచ్ ధారావత్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వీరన్న, గూగులోత్ బద్రు నాయక్, రాంబాబు, శంకరబోయిన ఎల్లయ్య, జినక రమేష్, బోడ రవి, గార్ల కృష్ణ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికితీయటమే మధు విద్యాలయం లక్ష్యం

## మధు విద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు

## మధు విద్యాలయంలో బహుమతి ప్రదానోత్సవం, పేరెంట్స్ మీట్




**వైరా, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** మధు విద్యాలయ లక్ష్యం కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలు, మంచి విలువలు, సమాజం పట్ల తల్లిదండ్రులు పట్ల బాధ్యతను తెలియజేస్తుందని మధు విద్యాసంస్థల సెక్రటరీ మల్లంపాటి వీరభద్రరావు అన్నారు.. ఈరోజుల్లో ప్రపంచం వేగంగా మారుతుందని, దానికి అనుగుణంగా విద్యా విధానంలో ఆధునిక మార్పులను చేస్తున్నామని శిక్షణతో పాటు విలువలు, క్రమశిక్షణ నైపుణ్యతను కూడా మేము నేర్పుతున్నామని మధు పాఠశాలలో డిజిటల్ క్లాసులు , స్మార్ట్ క్లాసులు ప్రవేశ పెట్టడం ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠాలను బోధిస్తున్నామని, వీడియోలు యానిమేషన్లు, ప్రాక్టికల్ ప్రదర్శన ద్వారా విద్యార్థులు ఆసక్తిగా నేర్చుకుంటున్నారని, విద్యార్థులలో ఆలోచన శక్తి పెంచే విధంగా బోధన జరుగుతుందన్నారు. గ్రూప్ డిస్కషన్స్, ప్రాజెక్ట్ వర్క్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా స్వయంగా నేర్చుకునే అలవాటు చేస్తున్నాము. ఏఐ కంప్యూటర్ ల్యాబ్ తో పాటు ఈ సంవత్సరం రోబోటిక్ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తున్నామని,మన పాఠశాల విద్యార్థులు రిజల్ట్స్ లోనే కాకుండా జీవితంలో కూడా విజయం సాధించేలా మేము శ్రమిస్తున్నామని విద్యాసంస్థల కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్ అన్నారు. మధు పాఠశాల అభివృద్ధికి గత 49 సంవత్సరాలుగా సహకరిస్తున్న మీ అందరికీ నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ జూన్ నాటికి మన పాఠశాల 50 సంవత్సరాలలోకి అడుగుపెడుతుంది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు, గేమ్స్ లో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లంపాటి ప్రసాదరావు, ట్రెజరర్ మల్లంపాటి నర్మద, ఇగ్నీస్ డైరెక్టర్ రేనిస్, యులిప్స్ డైరెక్టర్ అఖిల్, మధు విద్యాలయ ప్రిన్సిపాల్ డివిఆర్ చారి, రాజేంద్రప్రసాద్, రాంబాబు, అకాడమిక్ ఇంచార్జ్ ఆల్విన్ బాబు, ప్రైమరీ ఇన్చార్జ్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్--మేరమ్మ యాడి గుడి ప్రతిష్ఠ

**కొణిజర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** కొణిజర్ల మండలంలో సేవాలాల్ మహారాజ్ ,మేరమ్మ యాడి గుడి ప్రతిష్ఠ కార్యక్రమం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధల నడుమ జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల కమిటీ తరఫున సేవాలాల్ మహారాజ్, మేరమ్మ యాడి అమ్మవారి సేవా కార్యక్రమాలకు మద్దతుగా ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. మేరమ్మ యాడి అమ్మవారి ఆశీస్సులతో గ్రామాల్లో ఐక్యత, శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మంచి విలువలను పెంపొందిస్తాయని, ప్రజలందరూ కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ బోధనలు, మేరమ్మ యాడి అమ్మవారి ఆశీస్సులు సమాజానికి శ్రేయస్సు చేకూర్చాలని పలువురు ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో చిరంజీవి, చిన్న గోపతి సర్పంచ్ సవాళ్ల నాగేశ్వరరావు, రాజ్య తండా సర్పంచ్ పుష్పవతి నాగేశ్వరరావు నాయక్, రాజ్యతండా ఉప సర్పంచ్ గూగులోత్ నాగేశ్వరరావు, అమ్మపాలెం సర్పంచ్ షేక్ గాలి పాషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు మస్తాన్, మాజీ ఎంపీటీసీ బానోత్ అనూష,సేవాలాల్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మొండి వైఖరి విరమించుకోవాలి

## సిపిఐ వైరా మండల కార్యదర్శి

## యామాల గోపాలరావు

**వైరా, ఏప్రిల్ 23, (మనం న్యూస్):** ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విరమించుకోవాలని సిపిఐ వైరా మండల కార్యదర్శి యామల గోపాలరావు అన్నారు.వైరాలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయటం వలన గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ కార్మికులు నిరావధిక సమ్మె చేస్తున్నారని, కార్మికులు చేస్తున్న న్యాయమైన కోరికలను సత్వరమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వైరా మండల సిపిఐ పార్టీ , ఏఐటియుసి సంయుక్తంగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని తెలియజేశారు. ఆర్టీసీ కార్మికులు డిపోలలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా చూస్తూ వారి సమస్యల పట్ల ఎలాంటి చర్చలు జరపకపోవడం కొన్ని సమస్యలే పరిష్కారం చేస్తామని మొండి వైఖరి వహించటం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గారపాటి అశోక్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి మూటకొండ, కొండ రామకృష్ణ ,బండారుపల్లి ముత్తయ్య ఆళ్ళ సురేష్, దొబ్బల కృష్ణయ్య, షరతు, చింతపల్లి గోపాలరావు మూడు శ్రీనివాసరావు ,రాయి రవి, కోట నాగేశ్వరావు, కోట వెంకటేశ్వరరావు ,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నామా శ్రీనుకు నివాళులర్పించిన మంత్రి పొంగులేటి

**కొణిజర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నామా శ్రీనివాసరావు చిత్రపటానికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు. కొణిజర్ల మండలం లాలాపురం గ్రామంలో నామా శ్రీను దశదిన కర్మ కార్యక్రమానికి కార్యక్రమా కి ఆయన పాల్గొన్నారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్ కూడా హాజరై నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, రాయల పుల్లయ్య, చింతనిప్పు చలపతిరావు, గోరింట్ల పిచ్చారావు, జాలాది రామకృష్ణ, అయిలూరి మోహనరెడ్డి, పాసంగులపాటి రవి,



చింతనిప్పు ప్రసాద్, షేక్ కాశీం, తేళ్లూరి వీరయ్య, మోదుగు వెంకటి తదితరులు పాల్గొని నామా శ్రీనుకు ఘనంగా నివాళులు అర్పించారు

# మనం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

# టీజీడబ్ల్యూడీసీలో ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుకలు

**కొణిజర్ల,ఏప్రిల్ 23(మనం న్యూస్)** మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల లో ప్రపంచ పుస్తక దినోత్సవం, ఇంగ్లీష్ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమాన్ని ఇంగ్లీష్ విభాగం, గ్రంథాలయ విభాగం సంయుక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంగ్లీష్ విభాగం హెచ్ఓడీ కె.పీ. ఐశ్వర్య ఆధ్వర్యంలో గ్రాడ్యుయేటింగ్ క్రానికల్ 2026 అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమ అనుభూతులను పుస్తక రూపంలో ముద్రించడం జరిగింది.ఈ పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కె. రజనీ, వైస్ ప్రిన్సిపాల్, బి. రాజేశ్వరి,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె.పీ. ఐశ్వర్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజినీ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, మంచి పుస్తకం వందమంది మిత్రులకు సమానమని వివరించారు. అదేవిధంగా విద్యార్థులు ఇంత మంచి పుస్తకాన్ని కళాశాల గ్రంథాలయానికి అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్, లైబ్రేరియన్లు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన శెట్టిపల్లి

**ఏన్కూరు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఏన్కూరుకు చెందిన నారాయణదాస్ నరసింహారావు తన తల్లి, కీర్తిశేషులు నారాయణదాస్ నాగమణి పేరు మీద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి వెంకటేశ్వరరావు



మాట్లాడుతూ.. ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏన్కూరు ప్రధాన సెంటర్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు నరసింహారావును అభినందించారు. వేసవిలో ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు చల్లటి నీటిని అందించడం అభినందనీయమని కొనియాడారు. నిత్యం వివిధ పనులకు సైతం మండల కేంద్రానికి పలు గ్రామాల ప్రజలు వస్తుంటారని దీంతో వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. మొదటి రోజు కావడంతో ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య లాలూ నాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, ఆవుల నరసయ్య, చందమామ నరసింహారావు, కుసిని రోశయ్య, ఆది నరసింహారావు, మోరేపల్లి నరేంద్రబాబు, భూపతి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చిపంట కాలిపోయిన రైతును ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

**కారేపల్లి, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** కల్లంలో అగ్గికి అహుతైనా మిర్చిపంట బాధిత రైతు అజ్మీర శ్రీనివాస్ ను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం బాధిత రైతు మిర్చి కల్లాన్ని సీపీఐ(ఎం) బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బాధిత రైతు అజ్మీర శ్రీనివాస్ కౌలుకు తీసుకోని సాగుచేసిన భూమిలో మిర్చి పంట వేసి కోసిన 14 క్వింటాళ్ల మిర్చిని కల్లం ఆరబోయగా అది కాలిపోవటం విచారకరమన్నారు. ఆరుగాలం కష్టపడిన రైతు కష్టం అగ్గికి ఆహుతి కావటంతో రూ.4



లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు.దీనికి సంబంధించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు.దిక్కుతోని స్థితిలో ఉన్న గిరిజన రైతు శ్రీనివాస్‌కు ధైర్యం చెప్పిన సీపీఐ(ఎం) నాయకులు బాధిత రైతును ఆదుకోవాలని హార్టికల్చర్,వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తీసుకవెళ్ళారు.వెంటనే అగ్నిని ఆహుతైన పంటను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు.పంటను పరిశీలించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు పండగ కొండయ్య, కల్తి రామచంద్రు, పోతర్ల నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, దారావత్ వస్రాం, కుర్సం శ్రీను,భూక్య రమేష్, సొసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు తదితరులు ఉన్నారు.

మనం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

# 2వ రోజు కొనసాగిన ఆర్టీసీ సమ్మె

## సంఘీభావం తెలిపిన లింగాల కమల్ రాజు



**మధిర, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వము తమ మేనిఫెస్టో ద్వారా ఎన్నికల వాగ్దానాల ద్వారా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం వెంటనే ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని కోరుతూ సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా మధిర డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ మనుగడ కోసం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని జీవో ఇచ్చిందని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విలీనం చేస్తామని మిగిలిన కోరికలు అన్నిటినీ తీరుస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా కూడా కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చడం లేదని నిరంకుశ పాలన చేస్తుందని దుయ్యబట్టినారు మీ సమ్మెకు మేము పూర్తిగా అండగా ఉంటామని మీ న్యాయబద్ధమైన కోరికలు తీరే వరకు బి ఆర్ ఎస్ పార్టీ తరఫున మీకు సహాయ సహకారాలు అందిస్తామని మద్దతు తెలిపినారు. ఈ కార్యక్రమంలో లింగాల కమల్ రాజు తో పాటుగా టిఆర్ఎస్ పార్టీ మధిర పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లపోతు వెంకటేశ్వరరావు అరిగే శ్రీనివాసరావు మధిర మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, పరిశ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, ఆర్టీసీ రాష్ట్ర మాజీ నాయకులు ఖాదర్, తదితరులు పాల్గొని ఆర్టీసీ సమ్మెకు తమ సంఘీభావం తెలిపినారు.

## ఆర్వి కాంప్లెక్స్ దగ్గర చలివేంద్రం ప్రారంభం

**మధిర టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** పట్టణంలోని ఆర్వి కాంప్లెక్స్ వద్ద రంగా వెంకటేశ్వర్లు సుగుణవతి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం పట్టణ ప్రముఖులు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రంగా వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం ఆర్వి కాంప్లెక్స్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. త్రాగు నీటిని వృధా చేయకుండా ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవికాలంలో జన సంచారం అధికంగా ఉండే ఆర్వి కాంప్లెక్స్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షులు నరేంద్ర కాంగ్రెస్ పార్టీ13 వ వార్డు డివిజన్ ఇన్చార్జి రబ్బాని, 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి ప్రసాద్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు ఎమ్మెస్ బ్రదర్స్ అధినేత శ్రీనివాసరావు శివారెడ్డి, మహంకాళి సాయి రంగా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరణ

**మధిర టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ప్రిన్సిపల్ గా జి.శంకర్ బాధ్యతలు స్వీకరించారు. టీజీవో స్టేట్ ప్రధాన కార్యదర్శి నయుమ్ పాషా, గణేష్, టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు భరత్ , ఆర్ .సి హెచ్ సాంబయ్య, జి.విక్రమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపల్ జి.శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకున్నందుకు కళాశాల అడ్మిషన్లు ఇంకా పెంచేలాగా కృషి చేస్తాను అన్నారు. డ్రాప్ అవుట్ తగ్గించి, ఉత్తీర్ణత పర్సంటేజ్ పెంచుతానని, విద్యార్థినీ విద్యార్థులు మరెన్నో క్రమశిక్షణ అలవాట్లను పెంపొందిస్తానని తెలిపినారు. ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమా సూరి ప్రిన్సిపాల్ ని సన్మానించినారు. ఎఫ్ ఏ సి ప్రిన్సిపల్ ఆర్ లత, కళాశాల అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.



## వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మల్లు నందిని

**చింతకాని, ఏప్రిల్ 23 మనం న్యూస్) :** మండలంలోని నేరడ గ్రామంలో శ్రీ సీతారామ చంద్రమూర్తి శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం జరిగింది. ఈ మహెూత్సవంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని పూజలు నిర్వహించారు.



## ఘనంగా నాగులవంచ హాస్టల్లో సంక్షేమ వారోత్సవాలు

**చింతకాని, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** చింతకాని మండలం నాగులవంచలో గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన లి"ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లిలో భాగంగా నాగులవంచలోని షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలుర వసతి గృహంలో సంక్షేమ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వసతి గృహ సంక్షేమాధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతుల సందర్భంగా వసతి గృహంలో వివిధ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.సంక్షేమ వారోత్సవాల సందర్భంగా "ప్లాస్టిక్ వల్ల అనర్థాలు" అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, చిత్రలేఖనం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల్లో తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవ భావం పెంపొందించేందుకు అధికారుల ఆదేశాల మేరకు "పాద పూజా కార్యక్రమం" నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఆల్‌రౌండర్‌గా



నిలిచిన 8వ తరగతి విద్యార్థి జి. శేఖర్‌ను తల్లిదండ్రుల సమక్షంలో శాలువాతో సత్కరించారు. అదేవిధంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించగా, ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిజాయితీ, క్రమశిక్షణ, వినయం, స్నేహభావంతో ఉన్నత స్థాయికి ఎదగాలని సంక్షేమాధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి కొత్త వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఏఎన్ఎంలు, వసతి గృహ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహేందర్, జయసింహ, దిలీప్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

**మధిర టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్)** ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత కోరారు.గురువారం మధిర మున్సిపాలిటీ పరిధి అంబర్ పేటలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూచనలతో దెందుకూరు పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృథ్వి నాయక్,మధిర ఏరియా హాస్పిటల్ కంటి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం,టీవీ డిజిటల్ ఎక్సరే క్యాంపు ను మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం, నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి, ఈ శిబిరాల్లో నిపుణులైన వైద్యులతో ఉచిత కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ, కంటి శుక్లం వంటి వాటికి ఉచిత శస్త్రచికిత్సలు, మందులను అందిస్తారు అని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు, ఆర్థిక స్తోమత లేని వారికి, వృద్ధులకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి వారి ఈ సేవలను నియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి.వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, మలేరియా డెంగీ నివారణ సూపర్ వైజర్ సుబ్బలక్ష్మి, ఏఎన్ఎంలు భారతి, రత్న మాల, రాజేశ్వరి,ఆశ కార్యకర్తలు, టీబీ యూనిట్ సిబ్బంది సంధిఫ్ శివ,3 వ వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

**మధిర టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :**

మధిరలో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ పిల్లల హాస్పటల్ ను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనా ధని కుమార్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సూరం శెట్టి నాగభూషణం, కోన దామోదరావు, డాక్టర్ కొండలరావు కౌన్సిలర్లు చారులత వెంకటరమణ వైవిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.





# సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 'భూమి వారోత్సవాలు'





## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: సెక్రటరీ దాసరి ప్రభాకర్ రెడ్డి

## భారత్ సస్టైనబిలిటీ మిషన్ 2026లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** సత్తుపల్లి బి. గంగారం సమీపంలోని సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 'భూమి వారోత్సవాలు' (ఎర్త్ వీక్) ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ అవగాహన, సుస్థిరత, విద్యార్థుల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. క్యాంపస్ పరిశుభ్రత, జీరో ప్లాస్టిక్ డ్రైవ్, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాల ద్వారా పచ్చని క్యాంపస్‌ను నిర్మించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ పూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ.. జెఎన్‌టియు హైదరాబాద్, రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ సహకారంతో ఏప్రిల్ 22 నుండి 29 వరకు నిర్వహించే ఈ 'భారత్ సస్టైనబిలిటీ క్యాంపస్ మిషన్ 2026' ద్వారా దేశవ్యాప్తంగా పర్యావరణ బాధ్యతను పెంచుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆమె కోరారు. కళాశాల చైర్మన్ అండ్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్వితలి వర్చువల్ విధానంలో ప్రసంగిస్తూ.. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి షేక్ మీరాసాహెబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బలుసుపాటి సీతారాములు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో సత్తుపల్లి నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

## ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించిన హెచ్. ఝాన్సీ శ్రీ

## హైదరాబాద్ రవీంద్రభారతిలో విద్యార్థులకు ఘన సన్మానం




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటారు. సీఎంఏపీఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో ఈ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులతో దేశవ్యాప్త గుర్తింపు పొందారు. ఈ పరీక్షల్లో ఒకే పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించారు. హెచ్. ఝాన్సీ శ్రీ (గ్రేడ్--1):లి ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించి సంచలనం సృష్టించింది. ఆర్. యోగిత లక్ష్మి:లి దేశవ్యాప్తంగా 3వ ర్యాంక్ కైవసం చేసుకుంది. పి. శ్రీనిధి (8వ తరగతి): 4వ ర్యాంక్ సాధించింది. టి. దీక్షిత (గ్రేడ్--1): 5వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. హైదరాబాదులోని రవీంద్రభారతి వేదికపై నిర్వహించిన కార్యక్రమంలో విజేతలను ఘనంగా సన్మానించారు. తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసాపత్రాలు బహుమతులను అందజేశారు. జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన లిహెచ్. ఝాన్సీ శ్రీలి కి ప్రత్యేక బహుమతిగా లిల్యాప్‌టాప్‌లిను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. కార్యక్రమంలో ఖమ్మం జోన్ ఏజీఎం, ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పట్టణ ప్రముఖులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి:

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

## సత్తుపల్లి ఆర్టీసీ డిపో వద్ద రెండో రోజు కొనసాగుతున్న సమ్మె.

## కార్మికులకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** సత్తుపల్లి ఆర్టీసీ బస్ డిపో ఎదుట తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గురువారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే లిసండ్ర వెంకట వీరయ్యలి కార్మికులకు పూర్తి స్థాయిలో సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ: ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల మొండివైఖరి వీడాలని డిమాండ్ చేశారు. ప్రజా రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేయడం తగదని మండిపడ్డారు. ముఖ్యంగా 2021 వేతన సవరణలో భాగంగా లి30 శాతం ఫిట్‌మెంట్‌లి తక్షణమే అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రావాల్సిన బకాయిలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి నెల లిరూ. 400 కోట్లులి సంస్థకు కేటాయించాలి. అద్దె బస్సుల విధానాన్ని రద్దు చేసి, సంస్థ సొంతంగా బస్సులను నడపాలి. కేసీఆర్ పాలనలో ఆర్టీసీ వ్యవస్థను బలోపేతం చేసి, కార్మికులకు అండగా నిలిచామని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే స్ఫూర్తితో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్మికుల హక్కుల పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, వారి డిమాండ్లు నెరవేరే వరకు తమ మద్దతు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి తిరునాళ్ళలో పాల్గొన్న మువ్వా విజయబాబు



**సత్తుపల్లి రూరల్ ఏప్రిల్ 23, (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో గుడిపాడు రోడ్డులో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవంలో భాగంగా, ౨+×ణజ చైర్మన్ మువ్వా విజయబాబు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు...




# రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ జీవ జలములు ప్రారంభం..



**తల్లాడ, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** లితల్లాడలోని యూనియన్ బ్యాంక్ పక్కన రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని తల్లాడ తహశీల్దార్ టీ. కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు తాగునీరు అందించడం అభినందనీయం అన్నారు. అనంతరం నిర్వాహకులు దారెల్లి తిమోతి మాట్లాడుతూ రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ మనోహర్ జేమ్స్ ఆర్థికసాయంతో రెండు జీవ జలముల కేంద్రాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు , టిసిసి తల్లాడ మండల అధ్యక్షులు కే. ఇజ్రాయేలు, సూర్యం, నారపోగు ప్రసాద్, రేగళ్ల శ్రీనివాసరావు కాంపాటి రవి, దారెల్లి ఇందిరా, రావుల గోపయ్య గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 27న జనగణన శిక్షణా తరగతులు..

## తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి..



**తల్లాడ, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఈనెల 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు 2027 జనగణనకు సంబంధించిన శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తల్లాడ తహశీల్దార్ టీ. కరుణాకర్ రెడ్డి తెలిపారు. గురువారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2011లో జనాభా పరంగా జనగణన జరిగిందని, మరలా ఈ ఏడాది ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. తల్లాడ రైతు వేదికలో సుమారు 120 మంది ఉపాధ్యాయులకు జనగణనపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయం 8 గంటల నుండి 1:30 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం




# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## కొత్తగూడెంలో షీ టీమ్ అవగాహన సదస్సు

### మహిళల భద్రతపై కీలక సూచనలు

### డయల్ 112, టి-సేఫ్ యాప్ వినియోగంపై మార్గదర్శనం

### అప్రమత్తమై పోలీసులను సంప్రదించాలి: ఎస్ఐ లక్ష్మణ్

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 23 , (మనం న్యూస్):** షీ టీమ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో డయల్ 112, టి- సేఫ్ యాప్, మహిళలు, అమ్మాయిలు- జరిగే నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ లక్ష్మణ్ హాజరై అమ్మాయిలు సమాజంలో జరిగే నేరాల పైన అవగాహన కలిగి ఉండి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీస్ ని సంప్రదించాలని తెలిపారు. తోటి మహిళా ఉద్యోగులతో కస్టమర్స్ తో మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలని తెలిపారు డయల్ 112 కి కాల్ చేయడం ద్వారా ఎమర్జెన్సీ సర్వీస్ అయినటువంటి పోలీస్, ఫైర్, అంబులెన్సు, ఉమెన్ అండ్ చైల్ కి సంబంధించిన సహాయం పొందవచ్చు ఈ సర్వీస్ ని ఉపయోగాలు తెలిపి దానిని ఉపయోగించాలని తెలిపారు. టీ-సేఫ్ ద్వారా మన జర్నీ ని సేఫ్‌గా ఉంచుకోవచ్చు అని, ఈ యాప్ సర్వీస్ ద్వారా పోలీస్ మన జర్నీ ని మానిటర్ చేస్తారు అని తెలిపారు. అమ్మాయిలు ఎలాంటి ఇబ్బంది ఎదురుకున్న షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని 8712682121 కి కాల్ చేయాలని సూచించారు. వారి వివారాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ ఏఎస్ఐ నాగాయ్య, సిఎంఆర్ షాపింగ్ మాల్ సూపెర్వైజర్ సతీష్, సిబ్బంది, షీ టీమ్ కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 23(మనం న్యూస్):** సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపు సంబంధిత కౌన్సెలింగ్ కార్యక్రమం గురువారం రుద్రంపూర్ లోని ఆర్ సి ఓ ఏ క్లబ్లో సీనియారిటీ ప్రామాణికంగా నిర్వహించబడింది.ఈ కౌన్సెలింగ్లో ఎన్సీ, ఎంసీ, సీటు, బీటు క్వార్టర్స్ కేటాయింపును కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. క్వార్టర్స్ కేటాయింపుకు సంబంధించిన విధానాలు అర్హతలు ప్రాధాన్యత క్రమం తదితర అంశాలపై అధికారులచే కార్మికులకు వివరించబడింది.మొత్తం 151 మంది కొత్తగూడెం ఏరియాకు చెందిన ఉద్యోగులు, 13 మంది సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఉద్యోగులు కౌన్సెలింగ్కు నమోదు చేసుకున్నారు. ఇందులో 59 మంది గైర్హాజరు కాగా, 40 మంది ఆసక్తి చూపలేదు. 65 మంది క్వార్టర్స్ను ఎంపిక చేసుకున్నారు.త్రీ ఇంక్లైన్ జీఎం ఆఫీస్ సమీపంలో అధికారుల కోసం కొత్తగా ఎంఎ, ఏంబి టైప్ క్వార్టర్లు నిర్మించి వాటిని ఎగ్జిక్యూటివ్లకు కేటాయించిన అనంతరం వారు ఖాళీ చేసిన ఎన్సీ టైప్ క్వార్టర్లను ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు అవకాశంగా కల్పిస్తూ క్వార్టర్లను కౌన్సెలింగ్లో ఉంచడం జరిగింది. వారి అర్హత కేటగిరి పదవిని పరిగణనలోకి తీసుకొని పూర్తి పారదర్శకతతో కౌన్సెలింగ్ నిర్వహించి అర్హులైన వారికి క్వార్టర్స్ కేటాయించబడింది. ఈ క్వార్టర్ల కౌన్సెలింగ్ సాఫల్యవంతంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించినందకు కమిటీ సభ్యులు యూనియన్ ప్రతినిధుల సేవలను జిఎం ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ జివి.మోహనరావు, ఏరియా ఇంజనీర్ సూర్య నారాయణ రాజు, ఇన్చార్జ్ హెచ్ ఓ డి(సివిల్)కె.రాజారాం, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎం.డి. రజాక్, ఎస్ ఆర్ పి ఓ మురళి ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

### వ్యవసాయ కార్మికులు, రైతులు కలిస్తేనే దోపిడీదారులను ఎదుర్కోగలం

### మే4 తర్వాత డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతాయి

### ఆయిల్ దోపిడీ కోసమే అమెరికా యుద్ధం

### వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** వ్యవసాయ కార్మికులు, రైతులు కలిస్తేనే దోపిడీదారులను ఎదుర్కోగలమని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం సూచించారు. ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యమని చెప్పారు. వ్యవసాయ కార్మికులు, రైతులు ఐక్యత వర్ధిల్లాలని, ఏ ఒక్క పోరాటం చేసిన అందరం కలిసి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో గురువారం ప్రారంభమైన తెలంగాణ రైతు సంఘం మూడో మహాసభలో తమ్మినేని ప్రసంగించారు. ఆయిల్ దోపిడీ కోసమే అమెరికా యుద్ధం చేస్తోందని తెలిపారు. అమెరికాలో ఆయిల్ ధరలు పెరిగినా ఇండియాలో డీజిల్ ధరలు పెరగకపోవడం మోడీ గొప్పతనం కాదని, ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం మే 4 తేదీ తర్వాత ఆయిల్, గ్యాస్ ధరలు అమాంతం పెరుగుతాయని హెచ్చరించారు. పంటలకు గిట్టుబాటు ధర లేదు..కానీ ఎరువులు, పురుగుమందుల ధరలు పెరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ దోపిడీ కోసమే అమెరికా యుద్ధం మొదలుపెట్టిందని, ప్రపంచ దేశాలు అమెరికా పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఖండించకపోతే పెట్రోల్, డీజిల్ ధరలు దిగిరావన్నారు. అమెరికా ఆధిపత్యాన్ని అణచివేస్తున్న ఇరాన్ వెనుక ఎర్ర జెండా ఉందనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. డీజిల్, గ్యాస్, ఎరువులు వచ్చే హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయటం ద్వారా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడ్డాయన్నారు. అమెరికా పెత్తనాన్ని ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయన్నారు. వ్యవసాయ కార్మికులు, రైతులు



సంఘటితంగా పోరాడి తుపాకీ తూటాలను ఎదుర్కొని పోడు హక్కు పత్రాలు సాధించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎర్రజెండా అండగా నిలిస్తేనే హక్కులు సాధ్యమని తెలిపారు. ఎర్రజెండా ఉన్నంతవరకూ ఎకరం భూమి కూడా పేదల నుంచి తీసుకోలేరన్నారు. ఎర్ర జెండా నాయకత్వంలోనే సింగరేణి కార్మికులకు లబ్ధి చేకూరిందన్నారు. యూరియా సరిపోయినంత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అస్సలు యూరియా నే లేనప్పుడు ఆన్ లైన్ లో అప్లై చేస్తే ఎక్కడ నుంచి వస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఏఐకేఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్ ధావలే, విజ్జుకృష్ణన్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు, తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి టి. సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, సారంపల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15న ఉపాధి కార్మికుల సమ్మె

### పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచాలని జూన్ నుంచి ఉద్యమం

### లేదంటే హైదరాబాద్ ను ముట్టడిస్తాం

### అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** మే 15న ఉపాధి కార్మికుల సమ్మె దేశవ్యాప్తంగా జరుగనున్నదనీ, తెలంగాణలోనూ ఆ సమ్మెను జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గుర్తించిన 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచాలని జూన్ నుంచి ఉద్యమం చేయనున్నట్టు ప్రకటించారు. ఆ భూములను పంచకపోతే హైదరాబాద్ను ముట్టడిస్తామని హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సామినేని రామారావు నగర్ లో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. 33 వేల కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార పదార్థాలను మన దేశంలో పండిస్తున్నామనీ, మోడీ, రేవంత్రెడ్డి, దేశ ప్రజలు తిండి తినగలుగుతున్నారంటే రైతులు పండించిన పంటలే కారణమన్నారు. అంబానీ, అదానీ, కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చేందుకు డబ్బులు దొరుకుతాయిగానీ రైతులకు లేవని చెప్పడం దుర్మార్గం అన్నారు. పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేదంటే, మహారాష్ట్ర ను ఆదర్శంగా తీసుకుని హైదరాబాద్ను ముట్టడిస్తామని హెచ్చరించారు. యూరియాకు మూడేండ్ల కిందట రూ.2 లక్షల కోట్లు కేటాయిస్తే రెండు సంవత్సరాలు కోటీ 50 లక్షలు కేటాయిస్తే, ఈ సంవత్సరం కోటీ 15 లక్షలు మాత్రమే కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయడం ఏంటి? అని నిలదీశారు. కేరళలో ఒకే రోజు పేదలకు ఐదు లక్షల ఇండ్లను పంపిణీ చేసిన ఘనత విజయన్ సర్కారుదని కొనియాడారు. ఆ రాష్ట్రంలో ఉచిత వైద్యం అందిస్తున్నారన్నారన్నారు. రోజువారీ కూలి రూ.1000 నుంచి 1200 వరకు దక్కుతుందని తెలిపారు. 40 వేల స్కూళ్లను డిజిటలీకరణ చేశారని గుర్తుచేశారు. అలాంటి కేరళ వామపక్ష ప్రభుత్వంతో రేవంత్రెడ్డి తన సర్కార్ను పోలిక పెట్టి చూపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతులపై దాడులు చేస్తున్నారనీ, ఆధిపత్య కుల ధోరణి అధికమైందని పలు ఉదహరణలను ఎత్తిచూపారు.

## ప్రమాదాలకు కేంద్రంగా మారిన పైపులైన్ గొయ్యి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** కొత్తగూడెం పట్టణంలోని భజన మందిర్ నుంచి ఎస్పీ ఆఫీస్కు వెళ్లే ప్రధాన రహదారిలో, హనుమాన్ గుడి జంక్షన్ వద్ద కిన్నెరసాని పైపులైన్ పగిలి దాదాపు పది రోజులు గడిచినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తోంది. పైపులైన్ మరమ్మత్తుల కోసం సుమారు 20 అడుగుల లోతులో తవ్విన గొయ్యిని అలాగే వదిలేయడం వల్ల రహదారి ప్రమాదకరంగా మారింది.గొయ్యి వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రాత్రి వేళల్లో సరైన లైటింగ్ లేకపోవడం కారణంగా వాహనదారులు ఆ గొయ్యిని గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు గాయపడినట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు



మరియు పిల్లలు తీవ్ర ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు పైపులైన్ దెబ్బతినడంతో తాగునీటి సరఫరా కూడా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిరోడ్డుపై ఇంత పెద్ద గొయ్యి ఉండటం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగడంతో పాటు ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది.ప్రమాదాలు మరింత పెరగకముందే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించి వెంటనే పైపులైన్ మరమ్మత్తులు పూర్తి చేసి, రహదారిని సురక్షితంగా మార్చాలని హనుమాన్ బస్తి ప్రజలు కోరుతున్నారు.

# రైతు భరోసా నిధుల కోతపైనే సర్కారు దృష్టి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** రైతు భరోసాను ఎలా కట్ చేయాలనే ఆలోచన తప్ప మరో ఆలోచన రాష్ట్ర సర్కారుకు లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ విమర్శించారు. రైతు భరోసా నిధుల కోతపై సర్కారు దృష్టి పెట్టిందనీ, దాని కోసం ముగ్గురు మంత్రులతో సబ్కమిటీ ఏర్పాటు చేసిందని విమర్శించారు. రైతు భరోసా రూ.7500 ఇచ్చే దాకా పోరాడాలని పిలుపునిచ్చారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై సుంకాన్ని జీరో శాతాన్ని తగ్గించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల అమెరికా నుంచి 40 లక్షల బేళ్ల పత్తి ఇటీవల దిగుమతి అయ్యిందనీ, దీని వల్ల మన రాష్ట్రంలో పత్తి రేటు పడిపోయి రైతులకు నష్టం వాటిల్లిందని వివరించారు. క్వింటా పత్తికి రూ.8150 ఉండాల్సి ఉండగా రూ.6 వేలకు పడిపోవడం వల్ల రైతులు క్వింటాకు రూ.2 వేల వరకు నష్టపోయారని ఎత్తిచూపారు. సుంకాల తగ్గింపు పామాయిల్ రైతులపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నదన్నారు. కేంద్రం విధానాలపై రైతాంగ ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఉగాది సందర్భంగా ఇది రైతు నామ సంవత్సరం అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారనీ, కనీసం పూర్తిస్థాయిలో రైతు భరోసా కూడా సరిగా ఇవ్వడం లేదని చెప్పారు. ఇప్పటివరకు రెండు విడతల రైతు భరోసా నిధులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. రైతుల్లో అసంతృప్తి, ఆందోళనలు రేకెత్తినప్పుడు, పంచాయతీ నేపథ్యంలో రూ.5 వేలు ఉన్న రూ.6 వేలు చేసి వేశారని తెలిపారు. ఎకరాకు ఒకసారి ఐదెకరాలుంటే రెండో విడత వేసి ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చారని విమర్శించారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రుణ అర్హత కార్డులు కౌలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 30 శాతం మంది రైతులు కౌలు చేసుకుని బతుకుతున్నారనీ, అలాంటి వారిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని సూచించారు. ఒక సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తున్నారనీ, మిగతా ఆరు పంటలకు బోనస్ ఏమైందని ప్రశ్నించారు.

ఈ సభలో మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, సీనియర్ నేతలు సారంపల్లి మల్లారెడ్డి, అరిబండి ప్రసాద్, జంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జాతీయ నేత జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, రైతు సంఘం మహిళా విభాగం కన్వీనర్ కందాల ప్రమీల, రైతు సంఘం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, న్యాయవాది శివరాంప్రసాద్, ఆదివాసీ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, ప్రజా సంఘాల నేతలు శ్రీరాంనాయక్, ఆశయ్య, ఉడుత రవీందర్, అన్నవరపు కనకయ్య, ఏజే రమేశ్, మచ్చా వెంకటేశ్వర్లు, ఎమ్. జ్యోతి, బంతు రాంబాబు, కె.పుల్లయ్య, కె. ధర్మా, వెంకట్, కె. బ్రహ్మాచారి, బుర్రి శ్రీరా అన్నవరపు సత్యనారాయణ, పిట్టల రవి, కార్పొరేటర్ సీహెచ్.శ్రావణి, తదితరులు పాల్గన్నారు.

# ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలే బలమైన పునాది

## కేంద్రాలను మరింత బలోపేతం చేయాలి : ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి



**రామవరం, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** కొత్తగూడెం పట్టణంలోని 19వ డివిజన్ చిట్టి రామవరం అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు సమాజానికి పోషకాహారం, విద్య, ఆరోగ్యానికి నిలయాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. వీటి ద్వారా చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధి సాధ్యమవుతుందని, తల్లి-పిల్లలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం కార్పొరేట్ విద్యా వ్యవస్థ పెరుగుతున్న నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాల ప్రాధాన్యం మరింత పెరిగిందని ఆమె అభిప్రాయపడ్డారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ సేవలను అంకితభావంతో అందిస్తూ చిన్నారులను కేంద్రాలకు తీసుకువచ్చి వారికి పోషకాహారం అందించడంతో పాటు ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. వారి కృషి వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదగడమే కాకుండా మంచి అలవాట్లు అలవర్చుకుంటున్నారని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాశన - అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శన పిల్లలను ఆకట్టుకోవడంతో పాటు, తల్లులు పోషకాహారం ప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా చేసింది.అంతేకాకుండా, కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని ప్రతిజ్ఞ చేశారు. అంగన్వాడి టీచర్లు శ్రీదేవి, రజిత, ఆయా మీనా తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడి కేంద్రాల సేవలు సమాజానికి ఎంత అవసరమో మరోసారి స్పష్టమైంది. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేసి, సదుపాయాలను పెంచితే భవిష్యత్ తరాలకు మరింత మెరుగైన ఆరోగ్య, విద్యా వాతావరణం కల్పించవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా పొన్న గణేష్ బాబు

**చుంచుపల్లి, ఏప్రిల్ 23(మనం న్యూస్):** చుంచుపల్లి మండలం రుద్రంపూర్కు చెందిన పొన్న గణేష్ బాబు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా భద్రాచలం లోని పద్మశాలి సంఘం భవన్లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఆల్ ఇండియా యూత్ ప్రెసిడెంట్ గుండేటి శ్రీధర్, రాష్ట్ర యువజన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కొత్తగూడెం ఈసీ సభ్యులు సామంతుల నరేష్ తదితరుల సమక్షంలో గణేష్ బాబుకు అధికారికంగా పదవి బాధ్యతలు అప్పగించారు.ఈ నియామకంతో గణేష్ బాబు యువజన సమస్యల పరిష్కారం, సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తారని సంఘ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు పాల్గొని గణేష్ బాబును అభినందించారు.

# మనం

# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

# చుంచుపల్లి మండల ఓటర్లకు తహశీల్దార్ కీలక ప్రకటన

## – ఓటర్లు ఈ రోల్ మ్యాపింగ్లో సహకరించాలని విజ్ఞప్తి



**చుంచుపల్లి,ఏప్రిల్ 23(మనం న్యూస్) :** మండలంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ) భారత్ ఎన్నికల సంఘం ద్వారా కార్యక్రమం అమలు జరుగుతోందని భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చుంచుపల్లి తహసీల్దార్ కూచిపూడి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఈ-రోల్ మ్యాపింగ్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు.ఈ ప్రక్రియలో భాగంగా 2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, ప్రతి కుటుంబానికి సంబంధించిన సభ్యుల వివరాలను కుటుంబ మ్యాపింగ్ కింద నమోదు చేయడం కూడా ఈ కార్యక్రమంలో ముఖ్య భాగమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, మండలంలోని ప్రజలందరూ తమకు సంబంధించిన బిఎల్ఓలను సంప్రదించి తమ ఓటరు వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ కోరారు. ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం ద్వారా భవిష్యత్ ఎన్నికల కోసం ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధం కావడానికి సహకారం అందిస్తారని చెప్పారు.చుంచుపల్లి మండల పరిధిలోని 18 పంచాయతీలలో ఉన్న 41 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఓటర్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డ్ సభ్యులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.మండలంలోని ప్రతి ఓటరు ఈ రోల్ మ్యాపింగ్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# వేసవి సెలవుల్లో క్రీడలపై దృష్టి

## – విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

**సుజాతనగర్, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలోని దేగలమడుగు ఎం.పి.పి పాఠశాలలో వార్షిక పరీక్షలు ముగిసిన సందర్భంగా ప్రగతి పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దంపతులు చింతలపూడి సాయి కుమార్, శ్రావణి పాల్గొని విద్యార్థులను అభినందించారు.వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పిల్లలు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, టీవీలు వంటి సామాజిక మాధ్యమాలకు అలవాటు పడకుండా, క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా కంచర్ల కామేశ్వరరావు సౌజన్యంతో విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ, క్రీడలు పిల్లల శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మానసిక వికాసానికి కూడా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని అన్నారు.అలాగే వేసవి సెలవుల్లో పిల్లలు ఎదుర్కొనే సమస్యలపై కూడా అవగాహన కల్పించారు. అధికంగా మొబైల్ వినియోగం వల్ల కళ్ల సమస్యలు, నిద్రలేమి, అలసట వంటి ఇబ్బందులు రావచ్చని, బయట క్రీడలు ఆడకపోతే శారీరక దృఢత్వం తగ్గిపోతుందని హెచ్చరించారు.తల్లిదండ్రులు పిల్లలను క్రీడలు, పఠనం, సృజనాత్మక కార్యకలాపాల వైపు ప్రోత్సహించాలని సూచించారు. రోజువారీ వ్యాయామం, తగిన నీరు తీసుకోవడం, వేడి నుంచి రక్షణ చర్యలు పాటించడం వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ కార్పొరేటర్ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## ఎక్కడి చెత్త అక్కడే..!



- కంపు కొడుతున్న కొంపలు
- ఇండ్లలో పేరుకుపోయిన వ్యర్థాలు
- డంపింగ్ యార్డ్‌కే చెత్త ఆటోలు పరిమితం
- ప్రేక్షక పాత్రకి అధికారులు

**పాల్వంచ, ఏప్రిల్ 23(మనం న్యూస్):** పారిశ్రామిక ప్రాంతం దుర్గంధంతో అట్టుడుగుతోంది. పాల్వంచ పరిధి 27 డివిజన్లలో పారిశుధ్య నిల్వలు పేరుకు పోతున్నాయి. వారం రోజులుగా చెత్త ఆటోలు కార్యాలయానికి పరిమితమయ్యాయి. ఫలితంగా పలు కాలనీల్లో నిల్వ ఉన్న చెత్త, చెదార మలినాలు కుళ్ళి కంపు కొడుతున్నాయి.

**మరమ్మత్తుల నేపథ్యంలోనే .. సమస్యా?**

పాల్వంచ మున్సిపాలిటీలో కొనసాగే చెత్త సేకరించే స్వచ్ఛభారత్ ఆటోలు మనుమ్మత్తులకు గురైనట్లు సిబ్బంది సెలవిస్తున్నప్పటికీ.. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించుటలో మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శ సర్వత్ర వ్యక్తం అవుతుంది. కాలనీల నుండి వచ్చే చెత్త సమస్యపై మున్సిపల్ యంత్రాంగం నోరు మెదపడం లేదు. వారం, పది రోజులుగా వ్యర్థాలు ఇండ్లలో ఉండటంతో.. వానర సైన్యం సేకరించిన చెత్త పై కన్నేసాయి. ఇండ్లలోని చెత్తను, చిందర వందర చేసి కొత్త సమస్యను తెచ్చిపెడుతున్నాయి. మళ్లీ మరో చోట భద్రపరచలేక కుటుంబాలు నానావస్తలు పడే దుస్థితి.

**కంపులో కొంపలు..**

రోజుల తరబడి ఇండ్ల నుండి సేకరించిన (తడి, పొడి ) బస్తాల కొద్దీ చెత్త నిల్వలు కొంపలకే పరిమితం అయ్యాయి. ఫలితంగా దుర్వాసన వెదజల్లుతోంది. పాల్వంచ డివిజన్ వ్యాప్తంగా ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ.. మున్సిపల్ సిబ్బంది నుండి స్పందన శూన్యం. కొద్ది నెలల క్రితం వ్యాపార వర్గాల చెత్త



సేకరణకు మున్సిపల్ యంత్రాంగం కాంట్రాక్టు పద్ధతిన ఓ గుత్తేదారుకు పనులు ప్పగించింది. ఈ వ్యవస్థ ద్వారా చెత్త సేకరణ సజావుగా సాగుతున్నప్పటికీ.. ఇండ్లలోని చెత్తకు మాత్రం మోక్షం కలుగుట లేదు.

**కార్యాలయానికి పరిమితమైన స్వచ్ఛభారత్ ఆటోలు**

సుమారు 10 నుండి 15 స్వచ్ఛభారత్ ఆటోలు మరమ్మతులకు గురై, కార్యాలయానికి పరిమితమయ్యాయి. కొందరు కార్పొరేటర్లు, గృహాల యజమానులు సమస్యను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఓ మెకానిక్ ను పురమాయించినప్పటికీ.. కాలయాపన కొనసాగుతోంది.

**కొత్తగూడెం నగరపాలక సంస్థ ఏర్పాటుతోనే సమస్యా..**

పాల్వంచ మున్సిపాలిటీ కేంద్రంగా ఉన్నప్పుడే.. ఎప్పటి సమస్య అప్పటికీ పరిష్కారం అయ్యేది. కొత్తగూడెం నగరపాలక సంస్థలో పాల్వంచ డివిజన్ విలీనం చేయడంతో, పాల్వంచ వ్యాప్తంగా సరికొత్త సమస్య ఉత్పన్నమవుతోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధాన అధికార యంత్రాంగం కొత్తగూడెం కేంద్రంగా పనిచేయడంతో.. పాల్వంచకు తిప్పలు మొదలయ్యాయనే వాదన స్థానికంగా లేకపోలేదు. కొత్తగూడెం నగరపాలక సంస్థ కమిషనర్ సుజాత వివరణ కోరెందుకు చరవాణిలో ప్రయత్నించగా.. అందుబాటులోకి రాలేదు.

## అణగారిన అన్ని కులాలకు రిజర్వేషన్లు ఉండాలి

### బహుజన ఐక్యవేదిక

**పాల్వంచ, ఏప్రిల్ 23(మనం న్యూస్):** కొన్ని వేల సంవత్సరాలు ఓసి లు రాజులు, జమీంన్దారులు, మంత్రులుగా.. పీఎం, సీఎంలుగా, ఎంపీ, ఎమ్మెల్యే లుగా, ఉన్నత మైన ఉధ్యోగాలలో విధ్య,వైధ్యం,ఉపాది, రాజకీయ రంగాలలో ఓసీ వర్గాలు అధికార దర్పం ప్రదర్శించినట్లు బహుజన ఐక్యవేదిక స్పష్టం చేసింది. సంపద, భూములను ఆక్రమించుకొని సకల సుఖాలనూ అనుభవించారని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బరగడ దేవదానం ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికీ ఓపెన్ క్యాటగిరి ద్వారా పదవులు అనుభవిస్తున్నారు. కానీ, గతంలో బహుజనులను అన్ని సంక్షేమ రంగాలకూ, ఊరికీ, చదువుకూ ధూరంపెట్టి భానిసలుగా వాడుకున్నారు. అంటరాని వారని ముద్ర వేశారు. అభివృద్ధి కాకుండా చేశారు. కాబట్టి భారత రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించింది.ఈ పద్ధతి కొందరికి నచ్చలేదు. వారికి రిజర్వేషన్స్ ఉండాలంటున్నారు. అన్ని కులాల వారికి వారి జనాభా ప్రాతిపదికన సమాన వాటా ద్వారా రిజర్వేషన్లను ఇవ్వాలని బహుజన ఐక్యవేధిక కోరింది.

## ఓటర్ మ్యాపింగ్ కు ప్రజలు సహకరించాలి : తహశీల్దార్

**పాల్వంచ, ఏప్రిల్ 23(మనం న్యూస్):** భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ( స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ కు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ దారా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండల వ్యాప్తంగా ఓటర్లు 2002లో నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం నెంబర్, క్రమ సంఖ్యను ప్రస్తుతం నివాసం ఉన్న ఓటర్ మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. వివరాలకు సంబంధిత బూత్ స్థాయి అధికారి( బిఎల్ఓ)ని సంప్రదించాలన్నారు. వెంటనే మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ, ఏప్రిల్ 23(మనం న్యూస్):** కేపీ జగన్నాధపురం శ్రీ కనకదుర్గ( పెద్దమ్మ తల్లి ) దేవాలయంలో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవోపేతంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు దీక్ష

### - న్యాయం చేయాలని షన్విత వేడుకోలు

**పాల్వంచ, ఏప్రిల్ 23(మనం న్యూస్):** పట్టణ పరిధి బొల్లోరుగూడెంలో ప్రియుడు ఇంటి ముందు టెంటు వేసి కుటుంబ సభ్యులతో ప్రియురాలు నిరసన దీక్షకు దిగింది. తనను ఆర్థిక, శారీరకంగా వాడుకుని, వదిలేయడంతో న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో ప్రియుడి ఇంటి ముందు గురువారం బైటాయించింది. భాధితురాలు, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బొల్లోరి గూడెంకు చెందిన రావూరి శ్రీరామ్, శాన్వితలు ఒకరినొకరు ఇష్టపడ్డారు. ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఆరు సంవత్సరాలుగా శారీరక, అర్ధికంగా వాడుకున్నాడని ప్రియురాలు షన్విత ఆరోపించింది. పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగాయి. పెళ్లి చేసుకోమంటే చేసుకోనంటూ తెగేసి చెప్పడంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో గురువారం ఆందోళన బాట పట్టింది. నిద్ర మాత్రలు మింగి ప్రియుడు శ్రీరామ్ ఆత్మహత్య ప్రయత్నం నాటకం ఆడేడని శన్విత ఆరోపించింది. నిద్ర మాత్రలు కాదు. అబ్బాయి పెరసెట్మాల్ తీసుకొని డ్రామాలాడుతున్నాడని బాధితురాలు తల్లి జ్యోతి ఆరోపిస్తోంది. ఇరు వర్గాల బాధితులు గురువారం పట్టణ పోలీసుల నాశ్రయించారు. పరస్పరం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసుకున్నట్లు సమాచారం.





## నేషనల్ టాలెంట్ టెస్ట్లో జాతీయ రెండవ ర్యాంకు సాధించిన నారాయణ విద్యార్థిని

**పాల్వంచ, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఒలింపియాడ్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పోటీ పరీక్షల్లో పాల్వంచ నెహ్రూనగర్కు చెందిన అంబడిపూడి నరేందర్-శ్రీలత దంపతుల కుమార్తె, నారాయణ పాఠశాలలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని సాయి భవిష్య శ్రీ జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినట్లు పాల్వంచ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదు రవీంద్రభారతిలో బుధవారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, ఈ-టెక్నో ఆర్ డి హెడ్ అనిల్ కుమార్, ఈ చాంప్స్ ఆర్ మరియు డి హెడ్ స్వాతి లక్ష్మి , ఏజీఎం రాంకీ చేతుల మీదుగా విద్యార్థిని సాయి భవిష్య శ్రీకి కంప్యూటర్ ట్యాబు, మెడల్, షీల్ సర్టిఫికెట్ను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన పాల్వంచ నుంచి జాతీయ స్థాయి ర్యాంకు సాధించడం గర్వకారణమని అన్నారు. విద్యార్థిని విజయానికి కృషి




చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ.. క్రమశిక్షణతో కూడిన విద్యార్థుల భవిష్యత్తు ఎంతో ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజ వేయడానికి, విలువలతో కూడిన విద్యను అందించడానికి నారాయణ యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు, ఈ-టెక్నో కో-ఆర్డినేటర్ ప్రవీణ్, ఈ-చాంప్స్ కో-ఆర్డినేటర్ వినోద లక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### బిల్లుల జమ ప్రక్రియలో లోపాలు సరిదిద్దాలి

### పనుల్లో జాప్యం లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి : ఎంఎల్ఏ కూనంనేని

**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయనమాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ దఫాలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమకావాల్సిన బిల్లుల విషయంలో ఎదురవుతున్న లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ముఖ్యంగా సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు నిలిచిపోకుండా స్థానిక అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. స్థానిక పరిధిలోని సమస్యలను ఇక్కడే పరిష్కరించి, రాష్ట్ర స్థాయిలోని పెండింగ్ అంశాలను సత్వరమే ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ బిల్లుల విషయంలో పేద లబ్ధిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, కమిషనర్ సుజాత, ఎంపిడివోలు, తహసీల్దార్లు, గృహనిర్మాణ శాఖా అధికారులు పాల్గొన్నారు.




# కమ్యూనిస్టులు భూములు పంచితే.. నేటి పాలకులు గుంజుకుంటున్నరు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23(మనం న్యూస్):** తెలంగాణలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా. కేరళ, బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు పేదలకు లక్షలాది ఎకరాల భూములను పంచితే నేటి పాలకులు రైతుల నుంచి వాటిని గుంజుకుంటున్నాయని ఆలిండియా కిసాన్ సభ అధ్యక్షులు అశోక్ దావలే ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నరేగా చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గమన్నారు. దాని స్థానంలో తీసుకొచ్చిన రామ్ బోగస్ అని విమర్శించారు. బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారాయన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు ఐక్య సంఘటనా పోరాటాలు చేయడం అత్యావశ్యకం అని నొక్కి చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని సామినేని రామారావు నగర్ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు గురువారం ప్రారంభమయ్యాయి. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో దావలే మాట్లాడుతూ కొత్తగూడెంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సామినేని రామారావు, కాసాని ఐలయ్యకు ఘన నివాళి అర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీల ఇలాఖా అనీ, పోడు భూముల హక్కు కోసం పోరాడిన నేల ఇది అని కొనియాడారు. వేలాది సింగరేణి కార్మికుల అడ్డా అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా సింగరేణి సంస్థలోని ఉద్యోగుల సంఖ్య 1.17 లక్షల నుంచి 40 వేలకు పడిపోయిన విషయాన్ని ప్రస్తావించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రయివేటీకరణ విధానాల వల్ల సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థమైందన్నారు. 50 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. జమ్మూకాశ్మీర్లో కొంత మేరకు మినహా మిగతా ఏ రాష్ట్రంలోనైనా, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనైనా పేదలకు భూములను పంచారా? అని ప్రశ్నించారు. నేడు ఏ రాష్ట్రంలో చూసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల భూములను గుంజుకుంటున్న తీరును ఎండగట్టారు. దీనివల్ల రైతులు వ్యవసాయ కూలీలుగా, కార్మికులు మారిపోతున్న తీరును వివరించారు. అదే సమయంలో నూతన ఆర్థిక విధానాల వచ్చిన తర్వాత ఐదు లక్షల మంది పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 20 శాతం ధనిక రైతుల చేతుల్లో 80 శాతం భూములుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల గ్రామీణ భారతంలో కూడా తీవ్ర అసమానతలు పెరిగిపోతున్నాయనీ, దీన్ని సీరియస్ గా తీసుకుని పనిచేయాలని రైతు సంఘం శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంటలకు మద్దతు ధర అనేది బూటకంగా మారిందన్నారు. తెలంగాణలో మొక్కజొన్న పంట మద్దతు ధర కంటే రూ.750 తక్కువకు కొంటున్న పరిస్థితిని ఎత్తిచూపారు. వరికి ఎమ్ఎస్పీ రూ.2,370 ఉండగా.. తెలంగాణలో పచ్చి వడ్లకు క్వింటాకు రూ.1300 మాత్రమే ఇస్తున్నారనీ, బీహార్, యూపీ, ఉత్తరాది రాష్ట్రాల్లో కనీసం రూ.1000 కూడా దక్కట్లేదని చెప్పారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం క్వింటాకు రూ.3 వేలు ఇస్తున్నదనీ, రబ్బరు రైతులకు ప్రత్యేక బోనస్ ఇస్తున్నదని వివరించారు. రుణవిముక్తి చట్టం తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలోనైనా ఇలా చేస్తున్నారా? అని ప్రశ్నించారు. దేశమంతటా ఎమ్. ఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులకు సీ2+50 మద్దతు ధర ఇవ్వాలనీ, దేశంలోని రైతులందరికీ రుణమాఫీ చేయాలని పోరాడుతామని ప్రకటించారు. వీటిని అమలు చేయడం ద్వారానే దేశంలో రైతుల ఆత్మహత్యలను తగ్గించవచ్చునని తెలిపారు. ఇటీవల మోడీ సర్కారు దొడ్డిదారిని రైతు చట్టాలను అమలు చేయాలని చూస్తున్నదనీ, విద్యుత్తు ప్రయివేటు సంస్థలకు అప్పగించేందుకు విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందని వివరించారు.

ఇండియా-యూఎస్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం రైతులకే కాదు దేశానికే ప్రమాదమని హెచ్చరించారు. విత్తనరంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్రం సీడ్ బిల్లును ముందుకు తీసుకొచ్చిందని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో ఆర్థిక అంశాలపైనే కాకుండా సామాజిక అణచివేతపైనా ఐక్యపోరాటాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆదివాసీలు, గిరిజనులు, మైనార్టీలు, ఇతర సామాజిక తరగతుల్లోని పేదలను కలుపుకుని సంఘటితంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగ పోరాటాల్లో మహిళా రైతుల పాత్ర మరింత పెరగాలని ఆకాంక్షించారు. మహిళా రైతులు నాయకత్వ స్థాయిలోకి మరింత రావాల్సిన అవసరముందన్నారు. ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూకృష్ణన్ మాట్లాడుతూ..11 ఏండ్ల పాలనలో ప్రజలకు మోడీ ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. పైగా, ప్రజల నుంచి బలవంతంగా భూములను గుంజుకుంటున్న తీరును ఎత్తిచూపారు. మూడు నల్లచట్టాలు, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఎర్రజెండా నేతృత్వంలో బలమైన పోరాటాలు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో విఫలమైందని విమర్శించారు. మోడీ ఆర్థిక సంస్కరణల ఫలితంగా రైతాంగం సంక్షోభంలోకి కూరుకుపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నవంబర్ నెలలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలుంటాయని ప్రకటించారు. రానున్న కాలంలో రైతాంగ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, సీనియర్ నేతలు సారంపల్లి మల్లారెడ్డి, అరిబండి ప్రసాద్, జంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జాతీయ నేత జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, రైతు సంఘం మహిళా విభాగం కన్వీనర్ కందాల ప్రమీల, రైతు సంఘం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, న్యాయవాది శివరాంప్రసాద్, ఆదివాసీ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, ప్రజా సంఘాల నేతలు శ్రీరాంనాయక్, ఆశయ్య, ఉడుత రవీందర్, అన్నవరపు కనకయ్య, ఏజే రమేశ్, మచ్చా వెంకటేశ్వర్లు, ఎమ్. జ్యోతి, బంతు రాంబాబు, కె.పుల్లయ్య, కె. ధర్మా, వెంకట్, కె. బ్రహ్మాచారి, బుర్రి శ్రీరా అన్నవరపు సత్యనారాయణ, పిట్టల రవి, కార్పొరేటర్ సీహెచ్.శ్రావణి, తదితరులు పాల్గన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ



**దమ్మపేట, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** మండల పరిధిలో శాంతి భద్రతల నివారణకు, రోడ్డు భద్రత అవగాహన కల్పిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి నివారణ చర్యలు చేపడుతూ,యువత మత్తు పదార్థాలు సేవించి రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్న సందర్భం గా అరైవ్-అలైవ్ వంటి అవగాహన కార్యక్రమాలు ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసి ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ,చేతుల మీదుగా ప్రశాంస పత్రం అందుకున్న శుభ సందర్భంగా బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వ ర్యంలో దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ పాస్టర్లు మీ సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు, మీ గ్రామ ప్రజలందరికీ హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనాలు నడపాలని మీ వంతుగా అవగాహన కల్పించాలని కోరారు. తప్పకుండా మా వంతుగా సమాజ శ్రేయస్సు కొరకు కృషి చేస్తామని బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సెబాస్టియన్, ఉపాధ్యక్షులు యేసురత్నం,సెక్రటరీ క్రాంతి కుమార్, జాయింట్ సెక్రటరీ జకర్యా, కమిటీ పెద్దలు నిరీక్షణ రావు,దైవప్రసాద్, రవిబాబు, జాన్ బాబు,రమేష్ జాషువా,శ్యాంబా బు,తిమోతి, ప్రసాద్, ఇశ్రాయేలు, జోషెప్,లారెన్స్,అర్జున్ మరికొంత మంది పాస్టర్స్ పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## ఇంటర్మీడియట్ టౌన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన డేరంగుల నాగలక్ష్మి



**దమ్మపేట,ఏప్రిల్ 23 (మనం న్యూస్):** నాచారం జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థిని,డేరంగుల నాగలక్ష్మి,కి ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో 990 మార్కులతో సత్తుపల్లి టౌన్ ఫస్ట్ వచ్చిన సందర్భంగా పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాల హెచ్ ఎం, మరియు ఉపాధ్యాయులు క్యాష్ 10000/రు/- లను నాచారం సర్పంచ్ శ్రీమతి చీకటి రమాదేవి, ఉపసర్పంచ్ కె శ్యామల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కె నిర్మల, దమ్మపేట ఎం ఈ ఓ జగపతి, చేతుల మీదుగా అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లీ దండ్రులు,పాఠశాల ఉపాధ్యాయు లు విద్యార్థులు పాల్గొన్నారు.



## హైకోర్ట్ తీర్పుపై బిఆర్ఎస్ సంబరాలు

### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**దమ్మపేట, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషనపై హైకోర్ట్ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు దమ్మపేటలో సంబ రాలు జరుపుకున్నారు.అలాగే నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.నియోజకవర్గ ప్రజల తరుపున వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.వారు మాట్లా డుతు రైతుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం రాబందుల్లా రాష్ట్రాన్ని దోచుకోవడమే రేవంత్ అండ్ టీమ్ లక్ష్యం హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలు బట్టబయలు అయ్యాయి అధర్మంపై.ధర్మం విజయం సాధించింది.కేసీఆర్ నిజాయితీకి,తెలంగా ణ రైతుల నమ్మకానికి,ప్రాజెక్ట్ కోసం కష్టపడ్డ ఇంజినీర్ల శ్రమకు దక్కిన గౌరవం ప్రజల దృష్టిని మళ్ళించడా నికెనే ఇలా మా నాయకుల మీద బురదజల్లుతున్నారు.రేవంత్ రెడ్డి 420 హామీల అమలు చేయడం పక్కన పెట్టి పొద్దున లేస్తే కేసీఆర్ ని తిట్టడమే పనిగా పెట్టుకు న్నారు ఒక ముఖ్యమంత్రికి ఉండాల్సిన లక్షణాల్లో ఏ ఒక్క లక్షణం రేవంత్ లో లేవు.పరిపాలన చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవా లి.తెలంగాణకు కల్పతరువు అయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంచినందుకు రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.రాజ్యాంగం, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా న్యాయవ్యవస్థ చూస్తూ ఊరుకోదు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాల్సిందే.మా పూర్తి మద్దతు ఆర్టీసీ కార్మికులకు ఉంటుంది.మరో 2ఏండ్లలో కేసీఆర్ ప్రభుత్వం వస్తుంది.మీ లెక్కలు తప్పక సరిచేస్తాం.ప్రజలు ఆలో చనలో పడ్డారు.నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ కి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్,పార్కల గండి సర్పంచ్ కొమరం సుశీల, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్,గాజుబోయిన ఏసుబాబు,అబ్దుల్ జిన్నా, బుడే,నియోజకవర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాస్ రావు,వార్డ్ మెంబర్లు దారా రాము, గోళ్ళ భవనీ కృష్ణ యాదవ్,రూపా రాంబాబు,కొలురి నాగయ్య,మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మండవ సత్య,కాసిని శ్రీను,మద్దెల పుల్లారావు,వెలుగోటి మహేష్, దండాబత్తుల కాంతారావు, శేషాద్రి,ధర్మ,పోలారావు,నరేంద్ర తదితరులు ఉన్నారు.

మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## ఐటీడీఏ పిఓను సన్మానించిన బార్ అసోసియేషన్



**భద్రాచలం,ఏప్రిల్ 23 (మనం న్యూస్ ):** గిరిజనుల సంక్షేమం కొరకు ముఖ్యంగా విద్యా, వైద్యం, ఆదివాసి గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు, కోయ భాషను నేర్చుకోవడమే కాక గిరిజనుల పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలను మెచ్చుకొని, ఆదివాసి జేఏసి ఆదివాసి వికాస్ రత్న బిరుదు ఐటిడిఏ పిఓకు అందించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, భద్రాచలం బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించడం జరిగిందని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి శ్రీనివాస్ అన్నారు.గురువారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో భద్రాచలంలోని బార్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి పిఓను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గిరిజనుల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని, ముఖ్యంగా గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి సారించారని అలాగే ,జిపిఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం, ప్రైమరీ పాఠశాల విద్యార్థుల కొరకు కెరీర్ గైడెన్స్, క్రీడాకారులకు అధునాతనమైన క్రీడా పరికరాలు అందించడం, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా నేటితరం గిరిజన యువతి, యువకులు పాతకాలపు సాంప్రదాయాలు పాటించేలా అవగాహన కల్పించుకోవడానికి గిరిజన మ్యూజియం ఏర్పాటు,ఎస్ హెచ్ జి మహిళలు, గిరిజన మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల నిత్యవసర సరుకులు, గిరిజన రైతుల ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తులు నేరుగా ప్రజలకు అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేత భద్రగిరి మార్ట్ తో పాటు గిరిజన మ్యూజియం ప్రారంభించిన ఘనత ఐటీడీఏ పిఓ కు దక్కినందుకు ఆయనను ప్రత్యేకంగా మా అసోసియేషన్ తరపున సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, కోశాధికారి రాము, సీనియర్ న్యాయవాదులు ప్రసాద్, మంత్రి ప్రగడ గణపతి, పలివెల నరసింహారావు, పడిశిరి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, రవి, నరసింహమూర్తి, సురేష్ కుమార్, నరేష్, రవితేజ, రామ్మోహన్రావు, సంధ్య, అంజలి తదితరులు పాల్గొన్నారు....

## గౌరారంలో వారాంతపు సంత ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్



**దుమ్ముగూడెం ఏప్రిల్ 23 (మనం న్యూస్):** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గౌరారం గ్రామంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను గురువారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి అవసరాలను గుర్తించి ప్రజల సౌకర్యార్థం సర్పంచ్ శ్యామల రవివర్మ ఒక మంచి ఆలోచనతో సంతను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సంత ఏర్పాటుతో పేద ప్రజలకు అందుబాటులో ప్రతి నిత్యావసర వస్తువు, సరుకులు,కూరగాయలు చౌక ధరలకే అందుబాటులో ఉండే అవకాశం ఉందని, దీంతోపాటు స్థానికంగా పండించిన కూరగాయలు ఇతర వస్తువులు, అడవులు సేకరించిన అటవీ ఉత్పత్తులు ఈ వారాంతపు సంతలు అమ్ముకొని ఆర్థిక ప్రయోజనం పొందేందుకు వీలుంటుంది అని అన్నారు . సంత ఏర్పాటుతో గ్రామ పంచాయతీకీ కొంత ఆదాయం సమకూరడం వలన ఆ నిధులతో గ్రామపంచాయతీలు కొంతమేర అభివృద్ధి పనులు చేసుకోవడానికి వీలుంటుందని తెలిపారు. సర్పంచ్ శ్యామల రఘువర్మ మాట్లాడుతూ ప్రతి గురువారం సాయంత్రం మూడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సొంత జరగనున్నట్లు చుట్టుపక్క గ్రామాల ప్రజలు సంతను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీ ఓ వీరారెడ్డి, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, ఉప సర్పంచ్ సున్నం రమేష్, సిఆర్పిఎఫ్ ఇంచార్జ్ కమాండర్ రామ్ నారాయణ్ యాదవ్, ముర్రం వీరభద్రం, సర్పంచులు మట్టా వెంకటేశ్వరరావు,కల్లూరి ఆదినారాయణ,జయరావు, వార్డు సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు మడివి నారాయణ, సూర్యనారాయణ, కణితి రాముడు, కట్టోజు చంటి, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం ఏకలవ్య పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం



**దుమ్ముగూడెం ఏప్రిల్ 23 (మనం న్యూస్ ):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం సీతారాంపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నీరజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా గిరిజన సమరయోధుల చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యార్థులు సాధిస్తున్న విజయాలను ఉద్దేశించి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివరించారు. ఇటీవల విడుదలైన సిబిఎస్ ఫలితాలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు 100 శాతం ఉత్తీరింత సాధించిన పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి పాఠశాల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడ్పాటు ఎంతో అవసరమని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పలు సలహాలు సూచనలను ఇచ్చారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వీపర్ పోస్ట్ భర్తీకి దరఖాస్తులు స్వీకరణ

**దుమ్ముగూడెం ఏప్రిల్ 23 (మనం న్యూస్):** దుమ్ముగూడెం లో గల కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక్క స్వీపర్ పోస్ట్ భర్తీకి అర్హులైన వారి నుండి దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్వీపర్ పోస్ట్ కి అన్ని వర్గాల మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చని అర్హతలు ఏడవ తరగతి పాసై ఉండాలని మార్కుల జాబితాను దరఖాస్తుకి జత చేయాలని, కులం సర్టిఫికెట్ ఆధార్ కార్డు, సద్వికరణ పత్రం తోపాటు దరఖాస్తుకి ఒక పాస్ ఫోటోని జతచేయాలని దరఖాస్తులను ఏప్రిల్ 24 నుండి ఏప్రిల్ 27వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దుమ్ముగూడెం లో గల కేజీబీవీ పాఠశాలలో సమర్పించాలని కోరారు. ఆసక్తి గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గిరిజన యువతకు విదేశాల్లో ఉద్యోగాలు:పీవో

### – ఏడాదికి లక్షల్లో వేతనం



**భద్రాచలం ,ఏప్రిల్ 23( మనం న్యూస్):** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ హైదరాబాద్ ద్వారా ఆస్ట్రేలియా, జర్మనీ, ఓమన్ వంటి విదేశాలలో ఉద్యోగాల కోసం గిరిజన నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థులకు కావలసిన విద్యార్హతలు.స్ప్రే పెయింటర్ ఉద్యోగాల కొరకు 100 ఖాళీలు, ప్యానల్ బీటర్ ఉద్యోగాల కొరకు 100 ఖాళీలు కలవని, ఐటిఐ డిప్లొమా మెకానికల్ ఇంజనీరింగ్ లో ఏడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని సంవత్సరానికి 48 లక్షల చొప్పున వేతనం ఉంటుందని,ఆటోమేటిక్ మెకానిక్ లగ్జరీ కార్స్ ఉద్యోగాల కొరకు వంద ఖాళీలు కలవని, ఐటిఐ డిప్లమా మెకానికల్ ఇంజనీరింగ్ ఆటోమేటివ్ మెకానిక్ లో ఏడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 48 లక్షల రూపాయల వేతనం ఉంటుందని, వెల్డర్ పోస్టులో వంద ఖాళీలు కలవని, ఎస్ఎస్సి ఇంటర్ డిప్లొమా ఇన్ బిల్డింగ్ ఫ్యాబ్రికేషన్ మెకానికల్ రిలేటెడ్ ట్రేడర్స్ లో ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 48 లక్షల రూపాయల వేతనం ఉంటుందని, ట్రాన్స్మిషన్ లైన్ టెక్నీషియన్ పోస్టులో 20 ఖాళీలు కలవని, ఐటిఐ డిప్లమా బ్యాచులర్స్ లో కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 36 లక్షల రూపాయల వేతనం ఉంటుందని, ఎలక్ట్రీషియన్ పోస్టులో 120 ఖాళీలు కలవని, ఐటిఐ ఎలక్ట్రిషన్ లో రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, సంవత్సరానికి 33 లక్షల రూపాయల వేతనం ఉంటుందని, నర్సెస్ పోస్టులో 90 ఖాళీలు కలవని, బిఎస్సి నర్సింగ్ లేదా జిఎన్ఎమ్ కోర్సు చేసి ఉండాలని, సంవత్సరానికి 24 లక్షల రూపాయల వేతనం ఉంటుందని ఆయన అన్నారు.కావున ఆసక్తి, అర్హత గల గిరిజన నిరుద్యోగ యువత ఆధార్ కార్డు, కులం, పాస్పోర్ట్, స్టడీ పత్రాలతో ఈనెల 27, 28 తేదీలలో భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని భవిత సెల్ లో దరఖాస్తులు చేసుకోగలరని ఆయన కోరారు.

## గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజన మ్యూజియం



**భద్రాచలం ,ఏప్రిల్ 23 మనం న్యూస్):** ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పెయింటింగ్ చిత్రాలు పర్యాటకులకు ప్రతిబింబించేలా, ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు సుస్మిత యాదవ్, దిశ అన్నారు.గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నకు చెందిన సుస్మిత యాదవ్, దిశా ప్రస్తుతం కుంటా లోని ఈఎంఆర్ఎస్ పాఠశాలలో ఆర్ట్ ,మ్యూజిక్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నామని, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన మాకు ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఉందని, తెలుసుకుని మ్యూజియమును సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుప్తంగా తిలకించామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల జీవన విధానాలు మరియు సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు గిరిజనుల పనిముట్లు పొందుపరిచిన కళాఖండాలు చాలా బాగున్నాయి అని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ, యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో, ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా ,మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు.అనంతరం ఆదివాసి మహిళల సాంప్రదాయ దుస్తులు ధరించి మ్యూజియం గురించి వారి మనసులోని భావాలు వారి మాటల్లో తెలియజేశారు.ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మ్యూజియం అత్యుత్తమ గిరిజన మ్యూజియంలో ఒకటని, ఇక్కడి ప్రతి వస్తువు అద్భుతంగా,ప్రత్యేకంగా ఉన్నాయని, ఇక్కడి సిబ్బంది ఎంతో ఓర్పుతో సందర్శకులతో చాలా అంకితభావంతో ఎవరు వ్యవహరిస్తున్నారని, భాష అవరోధాలు ఉన్నప్పటికీ వారు మాకు ప్రతి విషయాలను అర్థమయ్యేలా వివరించారని, ఈ మ్యూజియం చాలా అద్భుతంగా ఉందని, అలాగే పని చేస్తున్న సిబ్బంది ప్రవర్తన కూడా మాకు ఎంతో నచ్చిందని, ఇక్కడ ప్రదర్శించిన గిరిజన వస్తువులన్నీ మాకు చాలా ఇష్టమని, మేము ఈ మ్యూజియంలో మళ్ళీ సందర్శించడానికి ఇష్టపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు డీఎస్ఓ ప్రభాకర్ రావు, వీరాస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## రాహుల్ విజ్ఞాన్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**– మే 26 నుండి ప్రారంభం – పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్మరాజు వెల్లడి**





**చర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** శ్రీ దేవభక్తుని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఈ నెల 26 వ తేదీ నుండి వేసవి సెలవుల ఉచిత కంప్యూటర్ శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు ప్రదానోపాద్యాయుడు వర్మరాజు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎంవిఎల్ నరసింహారావు లు వెల్లడించారు. నేటితో ఈ విద్యా సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో విద్యార్దులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్లాస్ వర్క్ లు, హోం వర్క్ లు, పరీక్షల పేరుతో పాఠ్యాంశాలతో కుస్తీ పట్టిన విద్యార్దులు వేసవి సెలవులను ఉపయోగించుకొని కంప్యూటర్ లో శిక్షణ పొందడం ద్వారా భవిష్యత్ కు పునాదులు వేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి ఏటా వేసవి సెలవులలో కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా ఏప్రిల్ 26 వ తేదీ నుండి మే 19 వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 10.50 వరకు మూడు బ్యాచ్ లు గా విభజించి శిక్షణ ఇస్తామన్నారు. ఆర్టిఫిషియల్ బేసిక్స్, కంప్యూటర్ బేసిక్స్, ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ వర్డ్, ఇంటర్ నెట్ బ్రౌసింగ్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ పవర్ పాయింట్, ఎంఎస్ పాయింట్ లపై దగ్గుపల్లి రాజా, దగ్గుపల్లి లావణ్యలు శిక్షణ ఇస్తారని వెల్లడించారు. బయటి పాఠశాలలకు చెందిన విద్యార్దులు 8 వ తరగతి లోపు వారికే శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రతి రోజు సమయానికి 10 నిముషాల ముందే పాఠశాల వద్దకు చేరుకోవాలని, అల్పాహారం వెంట తెచ్చు కోవాలని కోరారు ఆసక్తి గల విద్యార్దులు ఈ నెల 24 వ తేదీ లోపు పాఠశాల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## గ్రామాలు ఆధ్యాత్మికతతో వెల్లివిరియాలి

**– నర్సాపురం ఆలయ వ్యవస్థాపకులు శివనాగస్వామి**



**చర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** గ్రామాలు ఆధ్యాత్మికతో వెల్లి విరియాలని దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్న అరుణాచలం దేవాలయం వ్యవస్దాపకులు శివ నాగస్వామి అన్నారు. గురువారం ఆయన భక్తబృందంతో కలసి పలు ఆలయాలను సందర్శించారు. సుబ్బంపేట పంచాయతీ ఎదిరగుట్టల వద్ద గల శ్రీలక్ష్మి నర్సింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. ఇక్కడ మే 1 వ తేదీన జరగనున్న స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించారు. కళ్యాణం కొరకు ఉత్సవ మూర్తుల విగ్రహం అందచేయడంతో పాటు ఇకపై ప్రతిఏటా స్వామివారి కళ్యాణం, అన్నదాన కార్యక్రమం తమ అరుణాచల ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తామని ప్రకటించారు. మరోవైపు ప్రతి ఏటా కళ్యాణ మహోత్సవంకు అయ్యే ఖర్చు మొత్తం తాను భరిస్తానని చర్లకు చెందిన వ్యాపారి పెందుర్తి ఆంజనేయులు తెలిపారు. అనంతరం లింగాపురంపాడు గ్రామంలో పుణఃప్రతిష్ఠించనున్న ముత్యాలమ్మ ఆలయం, పాతచర్లలోని అమ్మవారి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా శివనాగస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హిందుత్వంపై విశ్వాసంతో పాటు భక్తిభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి హిందువు దేవాలయాల సందర్శన చేసి తమలో భక్తిభావం నింపుకోవాలని కోరారు. సనాతన ధర్మంపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో మనమంతా ఐఖ్యమత్యంతో ముందుకుసాగాలని విజ్ఞప్తి చేసారు.

## జర్‌పల్లిలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

**– ఆదివాసీలకు నిత్యావసరాల పంపిణీ**




**చర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజపూర్ జిల్లా పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జర్ పల్లి గ్రామంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో బాగంగా సిఆర్పిఎఫ్ 218 ఎఫ్ ఆద్వర్యంలో ఆదివాసీలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి వైద్యశిభిరం ఏర్పాటు చేసారు. ఛత్తీస్‌ఘడ్ సిఆర్పిఎఫ్ ఐజిపి షాలిన్, కుంట రేంజ్ డిఐజి రాజేష్ పాండే ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారు. బెటాలియన్ కమాండెంట్ మహ్మద్ ఖలీద్ ఖాన్, అసిస్టెంట్ కమాండెంట్ సునీల్ కుమార్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జర్ పల్లి పరిసర ప్రాంతాలయిన సర్పంచ్ పార, స్కూల్ పార, మోర్య పారా లకు చెందిన 250 మందికి పైగా ఆదివాసీలకు దుస్తులు, పాదరక్షలు, దోమ తెరలు, చేపల వలలు, గడ్డపారలు, సోలార్ ల్యాంప్ లు, గొడుగులు, నీటి డ్రమ్ములు, ప్లేట్స్, గ్లాసులు, వంట పాత్రలు, విద్యార్దులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, స్టేషనరీ, క్రికెట్, వాలీబాల్ కిట్లు, ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. అనంతరం బెటాలియన్ వైద్యాదికారి రాముల్ పి ఆద్వర్యంలో వైద్యశిభిరం నిర్వహించారు. వైద్యశిబిరంలో వివిద వ్యాదులకు మందులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పరిశరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చర్మ వ్యాదులు, చిన్నారులకు ప్రభలే వ్యాదులు, ఎముకలు, కీళ్ల నొప్పులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రక్తహీనత అదిగమించేందుకు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలియచేసారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్స్ జిడి దీపక్ తోమర్, జిడి నితేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**– ఏడిఏ సుధాకర్ రావు**

**చర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని భద్రాచలం వ్యవసాయ సహాయ సంచాలకులు బి సుధాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని పెద్దమిడిసిలేరు గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీలో బాగంగా పెండింగ్‌లో ఉన్న రైతుల రిజిస్ట్రీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో పేర్లు నమోదు చేసుకుంటేనే పిఎం కిసాన్, రైతు భరోసా, యూరియా వంటి పథకాలు అందుతాయని తెలిపారు. ఇప్పటికీ మండలంలో 55 శాతం రైతులు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. మిగిలిన రైతులు ఏఈవోలు నిర్వహిస్తున్న గ్రామ ప్రచారంలో నమోదు చేసుకోవాలని సూచించారు. అందుబాటులో లేని రైతులు మీ సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అదికారిని ఎస్ లావణ్య, వ్యవసాయ విస్తరణా అదికారి బి వినీల పాల్గొన్నారు.


## ఆర్టీసీ కార్మికుల సమ్మెను పరిష్కరించాలి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలి

**– బిఆర్ఎస్ డిమాండ్**



**చర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** తమ న్యాయమైన డిమాండ్ల సాదనకు సమ్మెకు దిగిన ఆర్టీసి కార్మికుల సమ్మెను పరిష్కరించి మండు వేసవిలో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ లు డిమాండ్ చేసారు. గురువారం చర్లలో జరిగిన సమావేశంలో దొడ్డి తాతారావు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగేనే వాటిని విస్మరించిందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి అవలంబిస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకోకుండా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. వెంటనే చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అటువంటి కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఎంతకాలం కార్మికులను మభ్యపెడుతారని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో అగ్రభాగాన నిలిచిన కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తోందని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. మండే ఎండలల్లో తమ డిమాండ్ల నెరవేర్చాలని శాంతియుతంగా నిరసన తెలిపే కార్మికుల స్వేచ్ఛ, హక్కులను కూడా ఈ ప్రభుత్వం కాలరాస్తోందని ధ్వజమెత్తారు. నీడ కోసం టెంట్లు కూడా వేసుకొనివ్వకుండా పోలీసులు ఆపడం దారుణమన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. సమ్మె పరిష్కారం కాకపోతే ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని, నేటి నుండి పాఠశాలకు సెలవులు ఉన్నందున ఇంటికి చేరుకునే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతారని అన్నారు. ప్రజలు, కార్మికుల బాధలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరించారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్‌యస్ నాయకుల సంఘీభావం

**ఇల్లందు, ఏప్రిల్ 23 (మనం న్యూస్)**: బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ సభ్యులు దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు పట్టణ నాయకులు ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి కార్మికుల సమ్మెకు సంఘీబావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెలో ఉన్న ఆర్టీసీ కార్మికులను ఉద్దేశించి దిండిగాల రాజేందర్, మాట్లాడుతూ ముప్పైరెండు వేలమంది ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన హక్కులకోసం సమ్మెలోకి దిగారని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికివారి ఎన్నికల మేనిఫెస్టో లో వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, వేతన బకాయిలు చెల్లిస్తామని, పి.ఆర్. సి. ని,ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అమలుచేస్తామని, మళ్ళీ ఆర్టీసీ లో కార్మిక సంఘాల ఏర్పాటుకు అనుమతిస్తామని హామీ ఇచ్చి, నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఓడదాటినాక బోడ మల్లయ్య అన్నా చందంగా వ్యవహారిస్తుందని, సకల జనుల సమ్మె స్ఫూర్తితో హక్కులు సాధించే వరకు సమ్మె కొనసాగించాలని, ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తామని వారి పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,బి ఆరె యస్, నాయకులుటీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్,



టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ జబ్బర్, బిఆర్ఎస్ నాయకులు సిలువేరు సత్యనారాయణ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, మండల ఉపాధ్యక్షులు డేరింగుల పోషం, నారపాక వసంతరావు, ములగుండ్ల ఉపేందర్ రావు,లలిత్ పాసి, రామ్ లాల్ పాసి, రాచపల్లి శ్రీను, తుంగపల్లి మహేష్, కుంట నవాబ్, శ్రీకాంత్, టేకులపల్లి శ్యామ్, బజారు సత్యనారాయణ, గడ్డి శీను, కరెంట్ ఆఫీస్ శ్రీకాంత్, ఫైనాన్స్ ఇమ్రాన్,ఆటో యూనియన్ నాయకులు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి కార్మికుల సమ్మెకు న్యూడెమోక్రసీ మద్దతు

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు

**ఇల్లందు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఇల్లందు ఆర్టీసీ బస్ డిపో ఎదురుగా గురువారం నిరసన తెలుపుతున్న కార్మికులను కలిసి సంపూర్ణ మద్దతు ఉంటుందని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు,తెలియజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే వారితోపాటు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొంటుందని తెలిపారు.రెండు రోజుల నుండి సమ్మె కొనసాగిస్తున్న ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండలు విపరీతంగా ఉన్న ఈ సమయంలో బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వివిధ ప్రజా,కుల సంఘాలు, రాజకీయ పార్టీలు,మేధావులువిద్యార్థి,యువజన, ఉపాధ్యాయ సంఘాలు,ప్రజలు కార్మికులకు మద్దతుగా నిలిచిసహకరించాలని పిలుపునిచ్చారు.



## మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం

**ఇల్లందు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఇల్లందు బీజేపీ నేతల ఆధ్వర్యంలో గురువారం కర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ బిజెపి అధ్యక్షురాలు సుచిత్ర శ్రీ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై టెర్రరిస్ట్ అని అనుచితంగా అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన ఖాన్ గ్రేస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, ఆదేశాలనుసారం గురువారం బిజెపి ఇల్లందు పట్టణ అధ్యక్షురాలుసుచిత్ర పాసి ఆధ్వర్యంలో ఇల్లందు బుగ్గ వాగు బ్రిడ్జి సర్కిల్ వద్ద ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశా మన్నారు. రెచ్చగొట్టుడు మాటలు మాట్లాడడం, తగ్గించుకోవాలని లేదంటే బిజెపి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మావూనూరి మాధవ్.,గుగులోత్. రాంచందర్ నాయక్,శివకుమార్ ఖండేల్వాల్,శాసనాల. రామయ్య,రాజ్ కుమార్. పాసి,కైరి. వంశీధర్. గౌడ్,ఓరుగంటి. నర్సింహా. రెడ్డి,సాయి విశాల్. పాసి,పెద్దబోయిన. సునీత,విద్యావతి,పాసి,సుమలత,ధుల్లు బాయి,లీలా బాయి,సునీత. పాసి,గడ్డం శ్రావణి,సంజన. పాసి,,ఉషా. తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు

### జూన్ 12న పునఃప్రారంభం

**ఇల్లందు, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఇల్లందు విద్యాశాఖ అధికారి ఉమా శంకర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేసవి సెలవుల వివరాలను క్రింది విధంగా తెలిపారు,రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవిసెలవులను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఏప్రిల్ 24 నుంచి అమలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 12న పునఃప్రారంభించాలని స్పష్టం చేసింది. విద్యా సంవత్సర కేలండర్ ప్రకారం ఈ సెలవులను ప్రకటించింది. విద్యా సంవత్సరం చివరి రోజులోగా అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో, విద్యార్థులకు భద్రతా చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది. మధ్యాహ్నం 12 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని విద్యార్థులకు వివరించాలని తెలిపింది. పాఠశాల నోటీసు బోర్డులపై భద్రతా నియమాలను ప్రదర్శించాలని, తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని ఆదేశించింది. అని ఎంఈఓ ఉమాశంకర్ తెలిపారు.

## కాళేశ్వరం విషయంలో కేసిఆర్, హరీష్ రావుకి ఊరట

### – కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బ తీయాలనే రేవంత్ కుట్ర
### – తిప్పి కొట్టిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం
### – మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్



**ఇల్లందు, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరి ప్రీయ నాయక్, గురువారం విడుదల చేసిన ప్రకటనలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అని ఇల్లందు మాజీ శాసనసభ్యులు ఇంఛార్జ్ హరిప్రియ నాయక్, అన్నారు.... కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కు, హైకోర్టులో భారీ ఊరట లభించడం హర్షనీయమని అన్నారు. ఇది కేవలం ,బి ఆర్ ఎస్, విజయం మాత్రమే కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల విజయానికి సంకేతంగా అభివర్ణించారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్పందించిన హైకోర్టు ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పిసి కమిషన్ తన విచారణలో ఎలాంటి కనీస నిబంధనలు పాటించలేదని అన్నారు. 2025 జూలైలో ప్రభుత్వం సమర్పించిన ఈ రిపోర్టు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని తెలంగాణ ప్రజల కోసం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి పార్టీ పై బురద చల్లేందుకే కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వరప్రదాయని ప్రాజెక్టు అని ఇప్పటికీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అదే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే వ్యవసాయానికి సాగునీరు అందిస్తుందని ఆ విషయాన్ని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను యావత్ తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నారని రాజకీయ కక్షతో ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఏ విధమైన స్పష్టమైన తీర్పు ఇచ్చిందో అదే విధంగా ప్రజలు కూడా తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఎప్పటికైనా సత్యం మాత్రమే జయిస్తుందని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, కీర్తిని ఎవరు చెరిపి వేయలేరని అన్నారు..

## ఘనంగా ఎంపీపీఎస్ ముత్తారపు కట్ట వార్షికోత్సవం

### సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థుల వీడ్కోలు

**ఇల్లందు, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ముత్తారం కట్ట ఎంపీపీఎస్, ఇల్లందులో పాఠశాల వార్షికోత్సవం, విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబ్బాకుల రవి, ఆధ్వర్యంలో గురువారం భారీ ఏర్పాట్లతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించి విద్యాభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు పై చర్చించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దరావత్ సరోజ, ఉప సర్పంచ్ సూర్నబాక వీరాస్వామి, పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు కుంజ కృష్ణవేణి, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్, గ్రామ పెద్ద కిన్నెర నర్సయ్య, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని సూచిస్తూ, పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల దాతలు బత్తిని శ్రీనివాస్, కుంజా రాంబాబు, సూర్నబాక సంధ్యారాణి తమ వంతు సహాయాన్ని కొనసాగిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ

### సమస్యల అడిగి తెలుసుకున్న ఏఎంసి ఛైర్మన్



**ఇల్లందు, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ఇల్లందు మండలం చల్లసముద్రం క్లస్టర్ పరిధిలో రైతుల సౌకర్యార్థం, ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రేపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద, ఆధ్వర్యంలో గురువారం రైతు వేదికలో రైతులుతో మాటామంతి నిర్వహించి కొనుగోలు కేంద్రాల వద్ద వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఇల్లందు మార్కెట్ కమిటి ఛైర్మన్ భానోత్, రాంబాబు, ఈ కార్యక్రమంలోఇల్లందు వ్యవసాయ సహకార సంఘం అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**- ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం**
**- రూ కోటి రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**మణుగూరు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, టీటీఆర్‌జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా రూ. 1 కోటి అంచనా వ్యయంతో ప్రధాన బీటీ రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ బీటీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే రూ. 2 కోట్లు 70 లక్షల వ్యయంతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా ధనికుల పిల్లలతో సమానంగా చదువుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని వివరించారు. వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం మీ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి ఇంటర్మీడియట్‌లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ తరఫున హృదయపూర్వకంగా అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

**పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ** ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి, నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు ఆమోదించామని వివరించారు.

**జిల్లా కలెక్టర్ అంకిత్ మాటల్లో**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శిక్షణ అందించనున్నామని తెలిపారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ**

ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని, ఐఐటీ తదితర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






## మండుతున్న ఎండల పట్ల ఉపాధి కూలీలకు అవగాహన కల్పించిన ఎంపీడీవో

**అశ్వాపురం, ఏప్రిల్ 23( మనం న్యూస్ ):** మండుతున్న ఎండల నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ ముత్యాలరావు సూచించారు. గురువారం ఆయన ఎలకలగూడెం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, సర్పంచ్ కలేటి నాగమణితో కలసి సందర్శించారు. ?ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు మధ్యాహ్న సమయాల్లో పనులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి తగినంత నీరు తాగాలని, పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తూ, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.



మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## ఘనంగా రవీంద్ర పబ్లిక్ స్కూల్ 40వ వార్షికోత్సవం

**- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన చిన్నారులు**





**అశ్వాపురం, ఏప్రిల్ 23( మనం న్యూస్ ):** మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ 40 వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా ప్రతినిధులు , తల్లిదండ్ర ులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను మరింత శోభాయ మానం చేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. సాంప్రదాయ నృత్యాలు, పాశ్చాత్య నృత్యాలు, నాటికలు, దేశభక్తి గేయాలతో కూడిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ముందుండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. మొత్తంగా రవీంద్ర పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.

## చిరు వ్యాపారస్తురాలికి ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్ చేయూత




**అశ్వాపురం, ఏప్రిల్ 23( మనం న్యూస్ ):** మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ టిడిపి సెంటర్ వద్ద పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న భవాని అనే చిరు వ్యాపారస్తురాలకి గురువారం ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్ సభ్యులు గొడుగు అందజేశారు. మండుతున్న ఎండల్లో ఆమెకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో గొడుగు అందజేసినట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సజ్జా సాహిత్య, సెక్రటరీ వీర కుమారి, సభ్యులు ముత్తినేని సుజాత, బోళ్ళ హైమావతి పాల్గొన్నారు. సమాజ సేవలో భాగంగా ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అవసరమైన వారికి సహాయం అందిస్తున్నందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సేవా స్ఫూర్తి మరింత మందికి ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు.

## మీ ప్రాణ రక్షణ కోసమే హెల్మెట్



**అశ్వాపురం, ఏప్రిల్ 23( మనం న్యూస్ ):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలనేది మీ ప్రాణ రక్షణ కోసమేనని ఎస్సై రాజేష్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం ఆయన సీతారాంపురం గ్రామ సమీపంలో తన సిబ్బందితో కలిసి ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలను ఆపి, ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను భారంలా భావించవద్దని, అది ఒక రక్షణ కవచమని పేర్కొన్నారు. ప్రమాదం ఎప్పుడు, ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేరని, తలకు దెబ్బ తగిలితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువని, అందుకే హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేవలం జరిమానా వేయడమే పోలీసుల ఉద్దేశ్యం కాదని, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు.

మనం



# పినపాక

పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు




## కృష్ణసాగర్‌లో ఉపాధి హామీ పనుల పరిశీలన.. కూలీలకు మంచినీరు, మెడికల్ కిట్ల పంపిణీ

**– మొక్కల పెంపకంలో జాగ్రత్తలు వహించాలి: సర్పంచ్ తాటి వాణ**

**బూర్గంపాడు, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామ పంచాయతీలో గురువారం సర్పంచ్ తాటి వాణి, ఉప సర్పంచ్ బి. మోహన్ రావు ఆధ్వర్యంలో ముమ్మరంగా పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పనులు మరియు విద్యా సౌకర్యాలను క్షేత్రస్థాయిలో వారు పరిశీలించారు. కృష్ణసాగర్ కాలనీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించిన సర్పంచ్, కూలీలతో నేరుగా మాట్లాడారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా కూలీల సౌకర్యార్థం మంచినీటి క్యాన్లను మరియు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిబంధనల ప్రకారం పనులు చేస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. అనంతరం డిఆర్డిఏ టీఏ ప్రసన్న కుమార్తో కలిసి గ్రామ పంచాయతీలోని మొక్కల నర్సరీని సందర్శించారు. రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని, మొక్కల పెంపకంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామ పరిసరాలు పచ్చదనంతో విరాజిల్లాలని ఆమె ఆకాంక్షించారు. తదనంతరం కృష్ణసాగర్ ఎస్టీ కాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న విద్యాబోధనపై ఆరా తీశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న హెచ్ఎం కోటేశ్వరరావు మరియు భీముడు సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య హనుమంతరావు, వార్డు సభ్యులు ఉసిల్ల రాజేష్, అంతోటి కృష్ణ లీల, బాదావత్ సురేష్, మడకం దేవయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాంకేతికతతోనే అంగన్‌వాడీ సేవలు మరింత వేగవంతం

**– అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ**

**–ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**బూర్గంపాడు, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు మరియు బాలింతలకు అందుతున్న సేవలను మరింత వేగవంతం చేసేందుకు సాంకేతికతను జోడించడం హర్షణీయమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక పట్టణ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ సేవలు మరింత సమర్థవంతంగా మరియు పారదర్శకంగా అమలు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులకు అందించే పోషణ, ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా నివేదికలు వేగంగా అందుతాయని, దీనివల్ల జాప్యం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ ఫోన్లను సద్వినియోగం చేసుకుని, డిజిటల్ విధానంలో పనులను వేగవంతం చేయాలని టీచర్లకు సూచించారు. నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి, సిబ్బంది సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

**–రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలపై తక్షణ స్పందన**
**–అలసత్వం ప్రదర్శించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ..**
**ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ..**









**కరకగూడెం,ఏప్రిల్ 23(మనం న్యూస్):** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం భద్రాచలం మృణల్ శ్రేష్ఠ తో కలసి పినపాక, కరకగూడెం మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం, పోతిరెడ్డిపల్లి, గోపాలరావుపేట, బోటిగూడెం కేంద్రాలను పరిశీలించారు. ఏడుళ్ల బయ్యారం కేంద్రంలో నిల్వలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం (మాయిశ్చర్ కంటెంట్)ను తనిఖీ చేశారు. కేంద్రంలో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్‌కు, 20 రోజులుగా ధాన్యం కొనుగోలుకు తీసుకువచ్చినా అధికారులు స్పందించడం లేదని, మిల్ ట్యాగింగ్ పూర్తి కాలేదని కారణాలు చెబుతున్నారని రైతులు వివరించారు. దీనిపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ బాధ్యులపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్‌లు ప్రతిరోజూ తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోతిరెడ్డిపల్లి వద్ద రైతులు కలెక్టర్ వాహనాన్ని ఆపి తమ సమస్యలను తెలియజేయగా, కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్, తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత డీసీఎంఎస్ అధికారిపై వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. బోటిగూడెం, బట్టుపల్లి కేంద్రాల్లో కూడా రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. రైతులకు నీడ, తాగునీరు, తూకం యంత్రాలు, టోకెన్ విధానం వంటి అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రైతుల నుంచి ధాన్యం స్వీకరణ సమయంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, తేమ శాతం పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. తూకం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, తూకం యంత్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. టోకెన్ విధానం ద్వారా రైతులకు సమయానుకూలంగా అవకాశం కల్పించి, ఎవరూ ఎక్కువ రోజులు వేచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్ ట్యాగింగ్, రవాణా ఏర్పాట్లు సమన్వయంతో జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 168 కొనుగోలు కేంద్రాల్లో చెక్‌లిస్ట్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు, టోకెన్ విధానం, నాణ్యత పరీక్షలు, తూకం ప్రక్రియ వంటి అంశాలను ప్రతిరోజూ పర్యవేక్షించి లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. అనంతరం కరకగూడెం మండలంలోని కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ధాన్యం గ్రేడ్, టోకెన్ విధానం, రైతులకు అందుతున్న సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా పినపాక మండలం తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న గోపాల్‌రావుపేట యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనాల లేఅవుట్, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో చర్చిస్తూ, పనులను నాణ్యతతో, వేగవంతంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం కొనసాగాలని, ఎలాంటి అలసత్వం లేకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ విభాగాలు, రక్తపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై సమగ్రంగా ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని ఆదేశించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి అవసరమైన ఔషధాలు సమృద్ధిగా ఉన్నాయా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు .వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సహా అవసరమైన ఔషధాలను సమృద్ధిగా నిల్వలో ఉంచాలని సూచించారు. ప్రతి రోగికి తక్షణం, నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు విశ్వసనీయమైన వైద్య సేవలు అందించడం ఆరోగ్య శాఖ ప్రధాన బాధ్యత అని కలెక్టర్ అన్నారు .ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారి దినేష్ కుమార్,వ్యవసాయ డివిజనల్ అధికారి తాతరావు, ఏఓ చాటర్జీ, తహసీల్దార్ కాంతయ్య, ఎంపీడీఓ దేవా వర కుమార్, ప్రభుత్వ వైద్యాధికారి రవితేజ, ఆర్ఐ కృష్ణ ప్రసాద్, ఎంఈఓ గద్దం మంజుల, సహకార సంఘం వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ ఏఈ సక్రు, కార్యదర్శులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, వైద్య శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతిని అధికారకంగా జరపాలి



**గుండాల, ఏప్రిల్ 23(మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా అధికారకంగా నిర్వహించాలని నిర్ణయిస్తూ జీవో జారీ చేయడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుండాల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు,వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల మండల అధ్యక్షులు మానాల శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మానాల ఉపేందర్ ,కోశాధికారి తవిడిశెట్టి రాంబాబు ఒక ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందడి

## కాంగ్రెస్ పార్టీకి ఇది అవకాశమా? సవాలా?



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 23 (మనం న్యూస్)** పాలేరు నియోజకవర్గం లో గ్రామస్థాయి లో మరోసారి ఎన్నికల హడావిడి మొదలైంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ లోపలే పాత--కొత్త వర్గాల మధ్య పోటీలు గ్రామాల్లో చర్చనీయాంశంగా మారాయి. గ్రామాల్లో కాంగ్రెస్ లో అంతర్గత కలహాలు గ్రామస్థాయిలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఐక్యత లోపించడం స్పష్టంగా కనిపిస్తోంది. పాత నాయకులు తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలనుకుంటే, కొత్తగా వచ్చిన నాయకులు అవకాశాల కోసం పోటీపడుతున్నారు. ఈ అంతర్గత విభేదాలు కార్యకర్తల మధ్య అసంతృప్తిని పెంచుతున్నాయి. కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళ పరిస్థితి....కార్యకర్తలలో గందరగోళంఎవరి వెంట వెళ్లాలో తెలియక కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఒకే పార్టీకి చెందిన రెండు వర్గాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి.

అధిష్టానం దృష్టికి సమస్యలు చేరుతున్నాయా? గ్రామాల్లో జరుగుతున్న ఈ పరిణామాలు ఉన్నత నాయకత్వం దృష్టికి ఎంతవరకు చేరుతున్నాయన్నది పెద్ద ప్రశ్న. స్థానిక నాయకత్వం సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**గతంలో జరిగిన ఎన్నికల ఫలితాలు వస్తాయా.....**

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లోగత ఎన్నికల లెక్కలు -- తప్పుదారి పట్టిస్తున్నాయా? గతంలో వచ్చిన ఫలితాలను ఆధారంగా తీసుకుని అదే వ్యూహంతో ముందుకు వెళ్లాలని చూస్తే అది ప్రమాదకరమవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. అధికార కాంగ్రెస్ పార్టీ బలం తడబడుతున్నట్లు కనిపిస్తుంది గ్రామాలలో దానికి ప్రధాన కారణం ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలలో బలంగా లేకపోవడం కార్యకర్తలకు సమన్వయలోపంరైతు పరిస్థితిని అర్థం చేసుకోలేకపోవడం రైతుని పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ఇవ్వలేకపోవడం ఇచ్చిన అరకొర ఇచ్చి రైతుని బలహీనులు చేసే పరిస్థితులు గ్రామాలలో నెలకొన్నాయని గ్రామాలలో గుసగుసలు వినపడుతుంది.

**అధికారపక్షం బలహీనతను -- ప్రతిపక్షం తన బలంగా మార్చుకొని పుంజుకుంటుందా?**

అధికార పక్షం తన బలాన్ని గ్రామస్థాయిలో పెంచుకోవాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుంది కారణం పార్టీలు పాత కాంగ్రెస్ అంటూ చీలిపోవడం ప్రధాన కారణం, కాంగ్రెస్ పార్టీ మాత్రం అంతర్గత సమస్యలతోనే సతమతమవుతోంది.

ఇది ప్రతిపక్షానికి సువర్ణ అవకాశంగా కూడా మారవచ్చు, కానీ కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమస్యలను అధిష్టానం దృష్టిలో ఉంచుకొని వారిని కట్టుదిట్టం చేసి వర్గాలు లేకుండా చేస్తే కాంగ్రెస్ తిరిగి పుంజుకునే అవకాశమా ఉండవచ్చునని ఈ ఎన్నికలు నిర్ణయించనున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మరో బలహీనత కూడా ఈ ఎన్నికలలో స్పష్టంగా కనిపిస్తుంది అదేమిటంటే రెబెల్ అభ్యర్థులు పోటీలో నిలబడి గెలవడం పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థులు ఓడిపోవడం గత సర్పంచ్ ఎలక్షన్ లో మనం చూసేద్దాం కానీ ఈసారి కూడా ఈ ఎంపీటీసీ ఎలక్షన్లో రెబెల్ అభ్యర్థులు ఎక్కువగా సీట్లు ఆశించే అవకాశం కూడా ఉన్నది. కొన్ని మేజర్ గ్రామపంచాయతీలలో ఈ పోరుకు ఇప్పటికే రంగం సిద్ధమైనట్లు అనాధికార సమాచారం సంచరిస్తూనే ఉంది ప్రజలలో. తరుణంలో గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొన్ని గ్రామపంచాయతీలో వర్గపూరితో గొడవలే పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టుకుని జై లవర్ కి వెళ్లిన దుస్థితి మనం గతంలో చూసినం. ఈ కాంగ్రెస్ పార్టీ బలహీనతను గ్రామాలలో కార్యకర్తల నుండి తరిమికొట్టకపోతే పెద్ద మూల్యమే చెల్లించుకోవాల్సి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోపక్క కొంతమంది మండల స్థాయి అధికారులు తమ ప్రభుత్వ ఉద్యోగాన్ని పక్కనపెట్టి అధికార పార్టీ పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ ప్రజలలో అవేర్నెస్ కూడా పెంచుతూనే ఉన్నారు. ఇప్పుడున్న అధికార పత్తి నాయకులు కానీ అధిష్టానం గానీ ప్రభుత్వ అధికారులను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రజలపై ఏ విధమైన నమ్మకాన్ని పెంచుతున్నారు అనేది కూడా అవగతం చేసుకొని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలలో ప్రభుత్వ అధికారులు ఏ విధమైన అవేర్నెస్ చేస్తున్నారా అనేది కూడా గమనించవలసిన అతిపెద్ద అంశం ఎందుకంటే గతంలో ప్రభుత్వం మారాలి అంటే మహిళా సంఘాల ద్వారా ఎక్కువగా సమన్వయ సమకూర్చుకొని ఎన్నికలలో ముందడుగు వేయవలసిన పరిస్థితి కూడా పార్టీలకు కనిపించింది ఏ పార్టీ గెలవాలన్నా గాని మహిళా సంఘాల పాత్ర కీలకంగా ఉంటుందని దీనిపై సమగ్ర విశ్లేషణ చాలా అవసరమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి దీనికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తే తప్ప మరో మనుగడ లేదని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు.

**కాంగ్రెస్ పార్టీ బలహీనతలపై దృష్టి సారించవలసిన సమయం ఆసన్నమైనది....**

కాంగ్రెస్ పార్టీ బలహీనతలు (పాలేరు ఫోకస్) ఐక్యత లోపం, వర్గపోరు బలమైన గ్రామస్థాయి నాయకత్వం లేకపోవడం, కార్యకర్తల అసంతృప్తి స్పష్టమైన వ్యూహం లేకపోవడం, స్థానిక సమస్యలపై దృష్టి తక్కువ, యువతను ఆకర్షించడంలో విఫలం ముందున్న దారి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో బలపడాలంటే వర్గపోరులను అణచివేయాలి, బలమైన స్థానిక నాయకత్వాన్ని ముందుకు తేవాలి, గ్రామ సమస్యలపై స్పష్టమైన అజెండాతో ముందుకు రావాలి, కార్యకర్తల్లో నమ్మకం పెంచాలి, పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కీలక పరీక్షగా మారాయి. అంతర్గత సమస్యలను అధిగమిస్తే ఇది అవకాశంగా మారవచ్చు... లేకపోతే మరోసారి వెనుకబడే ప్రమాదం ఉంది.




# బడి ఆస్తులకు బాధ్యులు ఎవరు?

### తలలు పట్టుకుంటున్న హెడ్మాస్టర్లు

**తిరుమలయపాలెం ఏప్రిల్ 23 (మనం న్యూస్)** ప్రభుత్వం ఈనెల 24 నుంచి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలకు వేసవి సెలవుల్ని ప్రకటించింది, ఈనెల 23న చివరి పని దినం సందర్భంగా 1నుంచి 9 తరగతులు చదువుతు న్న విద్యార్థుల ఫలితాలను ప్రకటించి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రగతి పత్రాలను అందజేయాలి, జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండటంతో జూన్ 12 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది, ఈ నేపథ్యంలోనే వేసవి సెలవుల్లో బడి ఆస్తులు జాగ్రత్త అంటూ పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నవీన్ నికోలస్, డిఈవోల కు తాజాగా ఆదేశాలు జారీ చేశారు దీంతో పాఠశాలల, హెడ్మా స్టర్లు, ప్రిన్సిపాల్స్, కేజీబీవీ అధికారుల్లో గుబులు రేగు తోంది. బోధనేతర సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో పాఠ శాలల్లో ఆస్తులను కాపాడె దెలా? అని తలలు పట్టుకుంటున్నారు. వేసవి సెలవుల సందర్భంగా పాఠశాలల్లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో విలువైన వస్తువులు, పరికరాలను కాపాడడంపై ఆందోళన చెందుతున్నారు. సర్కారు బడుల్లోని అన్ని పరికరాలు, వస్తువులు సెలవు రోజుల్లో జాగ్రత్తగా ఉండేలా ప్రదానోపాధ్యా యులు బాధ్యత వహిం చేలా చర్యలు తీసుకోవా లని నవీన్ నికోలస్ తన ఉత్తర్వులు పేర్కొన్నారు. ఏ ఏ సామగ్రిని భద్రపరచా లనేది ఆయన తన ఉత్త ర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం. నైట్ వాచ్ మెన్ నియామ కాలు చేపట్టలేదు దీనితో ఈ విలువైన పరికరాలు సెలవుల్లో ఎంత మేరకు భద్రంగా ఉంటాయన్నది ప్రశ్నార్థకం గా మారింది. గతంలో వేసవి సెలవు లప్పుడు మధ్యాహ్నం భోజనం బియ్యం చోరీ అయిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో విలువైన బోధనా పరికరాలను సైతం దొంగలు ఎత్తుకెళ్లారు. పలు చోట్ల ఉన్నత పాఠ శాలలు గ్రామ శివార్లలో ఉన్నాయి. ఇలాంటి చోట్ల చోరీలకు ఎక్కువ అవకాశం ఉంది.ఏ పాఠశాలల్లో సీసీ కెమెరాలు లేవు. కిటికీలు, తలుపులు బలంగా లేవు. ఇప్పటికే రెండు మూడు రోజులు వరుస సెలవులు వస్తే పాఠశాలల ఆవ రణ లో అసాంఘిక కార్యకలా పాలు సాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బడి ఆస్తులను కాపాడడం కష్టమేనని హెడ్ మాస్టర్లు వాపాతున్నారు. ప్రతీ పాఠశాలకు రాత్రి పూట కాపలాదారులను ప్రభుత్వమే నియమించా లని హెడ్మాస్టర్లు, ఉపాధ్యా యులు కోరుతున్నారు.




## సింగరాయపాలెం జెడ్పీ హైస్కూల్‌లో పీటీఎం

**కొణిజర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** సింగరాయపాలెం గ్రామంలో 2025--26 విద్యా సంవత్సరానికి గాను చివరి పని దినం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా, సింగరాయపాలెం సర్పంచ్ వేము నాగరాజు, మేకాలకుంట సర్పంచ్ అనిత, సాలె బంజార సర్పంచ్ శ్రీనివాసరావు, సిద్ధిక్ నగర్ సర్పంచ్ ఆదిత్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల ప్రగతి, పి.ఎం.శ్రీ పథకం అమలు, పదవ తరగతి విద్యార్థులపై తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ, బడిబాట కార్యక్రమం, క్రమశిక్షణ ప్రాధాన్యత, ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్‌లు ప్రభుత్వ పాఠశాలలు సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కోసం తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో విద్యకు ప్రాధాన్యత పెంచేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### కరస్పాండెంట్ జయప్రకాష్

### విజ్ఞాన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**వైరా, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాష్ అన్నారు. స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఎండలు బాగా వస్తున్నందున పిల్లలందరూ ఇంట్లోనే ఉండాలని తెలిపారు. చెరువుల వెంబడి ఈతకు వెళ్లి తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండానే ఉండాలని కోరారు. వేసవి కాలంలో, ఏదో ఒక విషయంలో శిక్షణ పొంది, వేసవి కాల సెలవలను ఆనందంగా గడపాలన్నారు. చెరువుల వద్ద వాగుల వద్ద ఈతకని వెళ్లి, ఇబ్బందుల పాలు కావద్దన్నారు. చిన్న పిల్లల కథలు తదితర నేర్చుకొని వేసవి కాల సెలవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై ఎన్నో ఆశలతో ఉంటారని వారి ఆశలను వమ్ము చేయవద్దన్నారు. క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

# చార్ధామ్ యాత్రికుల కోసం ఆరోగ్య సలహాలు, మార్గదర్శకాలు

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఉత్తరాఖండ్లోని చార్ధామ్ యాత్ర (యమునోత్రి, గంగోత్రి, కేదార్నాథ్, బద్రీనాథ్) సముద్ర మట్టానికి 2700 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న హిమాలయ పర్వత ప్రాంతాలలో జరుగుతుంది. విపరీతమైన చలి, తక్కువ ఆక్సిజన్, గాలి పీడనం తక్కువగా ఉండటం వల్ల యాత్రికులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. యాత్రికుల సౌకర్యార్థం ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆరోగ్య శాఖ జారీ చేసిన ముఖ్యమైన సూచనలు ఇక్కడ ఉన్నాయి:

**యాత్రకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
సురక్షితమైన ప్రయాణం కోసం ప్రణాళిక , సన్నద్ధత, వస్తువుల సేకరణ, అనే మూడు సూత్రాలను పాటించాలి.

**ప్రణాళిక:** వాతావరణానికి అలవాటు పడటానికి కనీసం 7 రోజుల పాటు యాత్రను ప్లాన్ చేసుకోండి. ప్రయాణంలో ప్రతి 2 గంటలకు ఒకసారి 5–10 నిమిషాల విరామం తీసుకోండి.

**సన్నద్ధత:** యాత్రకు కనీసం ఒక నెల ముందు నుండి ప్రతిరోజూ 20–30 నిమిషాల నడక, 5–10 నిమిషాల శ్వాస వ్యాయామాలు అలవాటు చేసుకోండి.

**ఆరోగ్య పరీక్షలు:** 55 ఏళ్లు పైబడిన వారు లేదా గుండె జబ్బులు, ఆస్తమా, రక్తపోటు (ఆ్క), మధుమేహం (ఖిఝ్బట) ఉన్నవారు యాత్రకు ముందు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. మీ డాక్టర్ అనుమతి ఇస్తేనే యాత్ర ప్రారంభించండి.

**వస్తువుల సేకరణ:** వెచ్చని ఉన్ని దుస్తులు, రెయిన్ కోట్లు, పల్స్ ఆక్సిమీటర్ మరియు థర్మామీటర్ వెంట ఉంచుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తమ మందులు, డాక్టర్ ఫోన్ నంబర్ను దగ్గర ఉంచుకోవాలి.

**యాత్ర సమయంలో పాటించవలసిన నియమాలు**

**ఆరోగ్య కేంద్రాలు:** యాత్ర మార్గంలో మెడికల్ రిలీఫ్ పోస్టు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 104 హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయండి.

**అలవాట్లు:** యాత్రలో ధూమపానం, మద్యం, కెఫిన్ కలిగిన పానీయాలు, నిద్ర మాత్రలు తీసుకోవద్దు.

ఆహారం, నీరు: రోజుకు కనీసం 2 లీటర్ల నీరు త్రాగాలి, పోషకమైన ఆహారంతీసుకోవాలి.

**జాగ్రత్త వహించాల్సిన లక్షణాలు:** ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర దగ్గు, మైకము, వాంతులు లేదా శరీరంలో ఒక వైపు తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందండి.

**ప్రత్యేక సూచనలు– హెచ్చరికలు:**
హై ఆల్టిట్యూడ్ అనారోగ్యం: ఎత్తు పెరిగే కొద్దీ ఆక్సిజన్ స్థాయిలు తగ్గుతాయి (సుమారు 17.9% నుండి 18.6% వరకు). దీనివల్ల తలనొప్పి, వికారం వంటి లక్షణాలు (ఎ.ఎమ్.ఎస్.) తలెత్తవచ్చు.
ముప్పు ఉన్నవారు: గర్భిణీ స్త్రీలు, అధిక శరీర బరువు (బి.ఎం.ఐ.30) ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

**డ్రైవర్లకు సూచనలు:** పర్వత ప్రాంతాలలో వాహనం నడిపేటప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవాలి. మద్యం సేవించకూడదు, లోయల వద్ద న్యూట్రల్ గేర్ వాడకూడదు.
సకాలంలో తీసుకునే తక్షణ జాగ్రత్తలు మీ ప్రాణాన్ని కాపాడుతాయి. సురక్షితమైన, ఆరోగ్యకరమైన చార్ధామ్ యాత్రను పూర్తి చేయాలని కోరుకుంటున్నాము.

# పోరాటాలు తెలంగాణకు కొత్తేం కాదు....

**పోరాడి హక్కులు సాధించుకోవాలి**
**శంకర్ గౌడ్ ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి**
**ఆర్టీసీ కార్మికులారా తొందరపడి అఘాయిత్యాలకు పాల్పడవద్దు**
**పాలేరు ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** పోరాటాలు తెలంగాణ ప్రజలకు కొత్తేం కాదని, పోరాడి తెలంగాణనే సాధించుకున్నాం, పోరాడి మన హక్కులు సాధించుకోవాలి గానీ ఆర్టీసీ కార్మికులు అఘాయిత్యాలకు పాల్పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని, మీ కుటుంబ బాధ్యత మీ పైనే ఉందని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లకు ప్రభుత్వం ఒప్పుకోకపోవడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం మనందరికీ తెలిసిందే. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను ఒప్పుకోకపోవడంతో పాటు, కార్మికుల డిమాండ్లను నెరవేర్చే దిశగా ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, పైగా పోలీసు బందోబస్తులతో సమ్మెను నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని, న్యాయమైన డిమాండ్లపై చేస్తున్న సమ్మెను నీరుగార్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుండడంతో తట్టుకోలేక వరంగల్ జిల్లా నర్సంపేట లో డ్రైవర్ కోల శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం చాలా బాధాకరమైన విషయమని, ఇలా ఆత్మహత్యలపర్వం మొదలయితే ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు రోడ్డు పాలవుతాయని, కార్మికులు సహనంతో హక్కులు సాధించుకునే దిశగా సమ్మెను కొనసాగించాలి గాని, ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని ఆయన ఆర్టీసీ కార్మికులను కోరారు. ఆర్టీసీ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన కోరికలను మాత్రమే అమలు చేయాలని కోరుతున్నారని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయక ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను విస్మరించిందని అందుకే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి కమిటీల పేరుతో కాలయాపన చేయడం మానుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ కోల శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆయనకు పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పాలేరు ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను నీరు గార్చే ప్రయత్నం చేయకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలని, లేనియెడల ఆర్టీసీ కార్మికులకు ఏదైనా జరిగితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాలని ఆర్టీసీ కార్మికుల పూర్తి భద్రత ప్రభుత్వానిదేనని కార్మికుల సమస్యలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు...

# శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం...

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి**



**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ , బి. విజయ్ కుమార్ , అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ట్రస్మా వైస్ ప్రెసిడెంట్గా కొణతం ఉమాశంకర్



**కొణిజర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** తెలంగాణ రికగ్నైజ్డ్ ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) వైస్ ప్రెసిడెంట్గా కొణతం ఉమాశంకర్ ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నికయ్యారు. కొణిజర్లలోని సమత సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్గా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఖమ్మంలోని విద్యారణ్య స్కూల్లో జరిగిన జిల్లా ప్రైవేట్ స్కూల్స్ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ తనను మరోసారి వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకోవడం పట్ల రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తండ్రి జ్ఞాపకార్థం సీపీఐ(ఎం)కి మినీ మైక్ సెట్ వితరణ



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** సీపీఐ(ఎం) సత్తుపల్లి మండల కార్యదర్శి లిజాజిరి జ్యోతిలి తన తండ్రి లిమౌర్య అనంత రాములులి జ్ఞాపకార్థం పార్టీకి వితరణగా మినీ మైక్ సెట్ను అందజేశారు. గురువారం స్థానిక రావి వీరవెంకయ్య (ప్రజా సంఘాల) భవన్లో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో, సీనియర్ నాయకులు లిబాల బుచ్చయ్యలి చేతుల మీదుగా రూ. 6,500 విలువైన ఈ మైక్ సెట్ను పార్టీకి అంకితం చేశారు. ఈ సందర్భంగా జాజిరి జ్యోతి మాట్లాడుతూ.. పార్టీ సమావేశాలు నిర్వహించే సమయంలో మైక్ సౌకర్యం లేక వక్తల ప్రసంగాలు చివరి వరుసలో ఉన్న కార్యకర్తలకు స్పష్టంగా వినబడటం లేదని, ఆ ఇబ్బందిని తొలగించాలనే ఉద్దేశంతో తన తండ్రి స్మారకార్థం ఈ మైక్ను అందించినట్లు తెలిపారు. తన భర్త, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ ప్రోత్సాహంతో ఈ వితరణ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్, మండల కమిటీ బాధ్యులు వేపులపాటి కుమారస్వామి, కువ్వారపు లక్ష్మణరావు, బండి వేలాద్రి, అయినంపూడి సనందనరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, తడికమళ్ల రామకృష్ణ, ఎలగం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి



**-సమ్మెను విరమింపజేయండి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఆర్టిసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను -విరమింపజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. 2019లో ఆర్టిసి కార్మికులు 52 రోజులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారని ఇప్పుడు అవే సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్నారన్నారు. అప్పుడు సమ్మెకు కాంగ్రెస్ మద్దతునిచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు -స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మేము అధికారంలోకి రాగానే చేపడతామని చెప్పిన రేవంత్రెడ్డి ప్రభుత్వం దానిని పక్కదారి పట్టించే ప్రయత్నం ఎందుకు చేస్తుందన్నారు. ప్రభుత్వ తీరు పట్ల కార్మికులు మనో వేదనకు గురై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారని ఇందుకు వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆర్టిసి డ్రైవర్ నిప్పంటించుకుని -ఆత్మహత్యాయత్నానికి పాల్పడడమే ఇందుకు నిదర్శనమన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆర్టిసి కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. లేని పక్షంలో కార్మికులతో పాటు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# ఇస్కాన్ టెంపుల్‌కు కేబినేట్ ఆమోదం

**-రఘునాథపాలెంలో సుమారు 5 ఎకరాల భూమి కేటాయింపు**
**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషికి ఫలితం**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రివర్గానికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు**
**- రూపుదిద్దుకుంటున్న సమగ్ర సేవా-సాంస్కృతిక వేదిక**

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం బ్యూరో):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఇస్కాన్ సొసైటీ ద్వారా శ్రీ బలరామకృష్ణ ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రఘునాథపాలెం గ్రామం మండలం పరిధిలో సుమారు 4 ఎకరాలు 30 గుంటల ప్రభుత్వ భూమిని ఇస్కాన్ సొసైటీకి కేటాయిస్తూ గురువారం మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా ఖమ్మంలో ఆధ్యాత్మిక- సాంస్కృతిక సేవా కేంద్రం ఏర్పాటు దిశగా ముందడుగు పడింది. జీ.ఓ. 571 ప్రకారం భూమి కేటాయింపు 14-09-2012 తేదీగల రెవెన్యూ (అసైన్-ఐ) శాఖ జి.ఒ.ఎం.ఎస్. నెం.571 నిబంధనల ప్రకారం, ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ విలువ చెల్లింపుపై ఈ భూమిని కేటాయించేందుకు నిర్ణయం తీసుకుంది. ఆశ్రమం భజన మందిర్ నిర్మాణం కోసం ఇస్కాన్ సొసైటీ పేరుతో ఈ భూమి వినియోగించబడనుంది.

**కలెక్టర్ ప్రతిపాదన....**
మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ సమర్పించిన ప్రతిపాదనను తెలంగాణ భూపరిపాలన ప్రధాన కమిషనర్ పరిశీలించి 05-01-2026న ప్రభుత్వానికి నివేదించారు. అనంతరం టి.జి.ఎల్.ఎం.ఎ (తెలంగాణ ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీ) సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి, మార్కెట్ విలువ చెల్లింపుపై భూమి కేటాయింపుకు ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

**క్యాబినెట్ ఆమోదంతో ప్రాజెక్టు ఊపిరి...**
మంత్రిమండలి ఆమోదంతో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఖమ్మం నగరానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచే ఈ ప్రాజెక్ట్ త్వరలోనే నిర్మాణ దశలోకి వెళ్లే అవకాశముంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రిమండలి తీసుకున్న ఈ నిర్ణయం ఖమ్మం అభివృద్ధికి తోడ్పడుతుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**ఖమ్మంలో ఇస్కాన్ మహా ప్రాజెక్టు....**
ఖమ్మం నగరానికి ఆధ్యాత్మిక శోభను అందించే ఒక మహోత్తర ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషితో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఇస్కాన్ ఆలయ నిర్మాణం ప్రారంభమవడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఆలయం భక్తులకు శ్రీకృష్ణ భక్తి మార్గంలో సేవలు అందించడమే కాకుండా గీతా ప్రచారం, సత్సంగాలు, ధార్మిక కార్యక్రమాలకు వేదికగా నిలవనుంది.



ఖమ్మం జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న ఆలయం సాధారణ దేవాలయ నిర్మాణం కాదు-ఇది భక్తి, విద్య, సేవ, గ్రామీణాభివృద్ధి అన్న నాలుగు స్తంభాలపై నిలబడే సమగ్ర ఆధ్యాత్మిక-సామాజిక ప్రాజెక్ట్. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో ముందుకు సాగుతున్న ఈ ప్రణాళిక, నగరానికి ఆధ్యాత్మిక గుర్తింపును మాత్రమే కాకుండా సమాజానికి దీర్ఘకాల ప్రయోజనాలను అందించనుంది. ఖమ్మంను ఆధ్యాత్మిక-సేవా కేంద్రంగా మలచే దిశగా ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు.

ఇస్కాన్ లక్ష్యాలు
శ్రీ శ్రీ బలరామ కృష్ణ ఆలయం నిర్మాణం, గోశాల ఏర్పాటు, అన్నదానం కార్యక్రమాలు, యోగా, ధ్యానం మరియు సాత్విక ఆహార అలవాట్ల ద్వారా ఆధునిక యువతను వేద జీవన విధానానికి అనుసంధానం చేయడం, పాఠశాల విద్యార్థుల కోసం భగవద్గీత బోధన - ప్రతి ఆదివారం తరగతులు మరియు వేసవి శిబిరాలు నిర్వహించడం, మహిళా సాధికారత, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిరిజన సంక్షేమం.

శ్రీ శ్రీ బలరామ-కృష్ణ ఆలయం: భక్తి, వాస్తు, సంస్కృతి సమ్మేళనం...
ఈ ప్రాజెక్టులో ప్రధాన ప్రత్యేక ఆకర్షణగా నిలిచే శ్రీ శ్రీ బలరామ-కృష్ణ ఆలయం వేద శిల్పకళా సౌందర్యాన్ని ప్రతిబింబించేలా నిర్మాణం కానుంది. విశాల ప్రాంగణం, నిత్య పూజలు, భజనలు, ఉత్సవాలతో ఇది భక్తులను ఆకర్షించనుంది. నగర జీవన ఒత్తిడిలో మానసిక ప్రశాంతత కోరుకునే వారికి ఇది ఆధ్యాత్మిక ఆశ్రయంగా మారే అవకాశం ఉంది. పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఖమ్మం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లనుంది. దీంతో పర్యాటక రంగాన్ని కూడా ప్రోత్సహించే అవకాశముంది.

**గోశాల: సంస్కృతి పరిరక్షణతో పాటు జీవ వైవిధ్యానికి మద్దతు...**
గోశాల ఏర్పాటు ద్వారా గోసంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం మాత్రమే కాదు, సాంప్రదాయ భారతీయ వ్యవసాయ-ఆహార వ్యవస్థలను ప్రజలకు అనుసంధానం చేయాలనే లక్ష్యం ఉంది. గో-ఉత్పత్తుల వినియోగం, ఆర్గానిక్ వ్యవసాయానికి అనుసంధానం ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించవచ్చు. ఇది ఆర్థికంగా కూడా స్వయం సమృద్ధికి దోహదం చేయగలదు.

**అన్నదానం: ఆకలి నివారణ నుంచి సామాజిక సమానత్వం వరకు...**
నిత్య అన్నదానం కార్యక్రమాలు కేవలం దాతృత్వ చర్యగా కాకుండా, సమాజంలో ఆకలి నిర్మూలనకు ఒక వ్యవస్థీకృత ప్రయత్నంగా ఉంటాయి. నగరంలో వలస కార్మికులు, నిరుపేదలకు ఇది ఆధారంగా మారే అవకాశం ఉంది. అన్నదానం ద్వారా మానవతా విలువలు బలపడతాయి, సమాజంలో అనుబంధం పెరుగుతుంది. ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడమే ఈ అన్నదాన సేవ ప్రధాన ఉద్దేశం.

**యువతకు యోగా-ధ్యానం: ఆధునిక ఒత్తిడులకు వేద పరిష్కారం...**
ప్రస్తుత యువత ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, చెడు వ్యసనాలు, ఆధునిక జీవన శైలి సమస్యలకు యోగా, ధ్యానం, సాత్విక ఆహారం వంటి వేద పద్ధతుల ద్వారా పరిష్కార మార్గాలు చూపించాలనే లక్ష్యం ఉంది. వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైతికత-ఈ మూడు అంశాల్లో యువతను బలపరచడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషించగలదు.

**విద్యార్థులకు భగవద్గీత బోధన: విలువలతో కూడిన విద్యా దిశ....**
ప్రతి ఆదివారం భగవద్గీత తరగతులు, వేసవి శిబిరాల ద్వారా విద్యార్థుల్లో చిన్న వయసులోనే ఆధ్యాత్మికతను పెంపొందించడం, నైతికత విలువలు, బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ప్రయత్నం జరుగుతుంది. పాఠశాల విద్యకు తోడు జీవన విలువలను నేర్పే ఈ కార్యక్రమాలు భావితరాలకు దిశానిర్దేశం చేస్తాయి.

**మహిళా సాధికారత: ఆధ్యాత్మికతతో ఆత్మవిశ్వాసం...**
మహిళల సామాజిక, ఆర్థిక, మానసిక అభివృద్ధికి ఆధ్యాత్మిక విలువలను జోడించడమే ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత. స్వయం సహాయక సమూహాలు, శిక్షణ కార్యక్రమాలు, నైతిక విద్య ద్వారా మహిళలు కుటుంబం-సమాజంలో మరింత ప్రభావవంతమైన పాత్ర పోషించేలా చేయడమే లక్ష్యం.

**సహజ వ్యవసాయం: రైతులకు ప్రత్యామ్నాయ మార్గదర్శనం...**
రసాయనాల వినియోగం తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల ఖర్చులు తగ్గించే దిశగా అవగాహన కల్పించనున్నారు. గోశాల, సహజ వ్యవసాయం పరస్పరం అనుసంధానమై స్థిరమైన వ్యవసాయ మోడల్గా మారే అవకాశముంది.

**గిరిజన సంక్షేమం: అట్టడుగు వర్గాలకు అభివృద్ధి దిశ...**
గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, పోషణ, ఆధ్యాత్మిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యం ఉంది. ప్రధాన జన ప్రవంతిలోకి వారిని తీసుకురావడంలో ఈ కార్యక్రమాలు కీలకంగా నిలవవచ్చు.

**ఖమ్మానికి కొత్త రూపు: ఆధ్యాత్మిక-సేవా హబ్గా రూపాంతరం....**
ఖమ్మంలో ఇప్పటికే ఒక పక్క అల్లీపురంలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణం మరోపక్క రఘునాథపల్లిలో ఇస్కాన్ ద్వారా శ్రీ బలరామ కృష్ణ దేవాలయ నిర్మాణం ప్రాజెక్ట్ లు పూర్తి స్థాయిలో అమలు అయితే, ఖమ్మం జిల్లా ఒక ఆధ్యాత్మిక-సేవా కేంద్రంగా ఎదగవచ్చు. భక్తి, విద్య, సేవల సమన్వయంతో ఇది రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందే అవకాశముంది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు, పర్యాటక రంగానికి కూడా ఇది ఊతమివ్వగలదు. ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం ఖమ్మానికి కేవలం ఆధ్యాత్మిక కేంద్రాన్ని మాత్రమే కాకుండా, సమాజంలోని విభిన్న వర్గాల సమగ్ర అభివృద్ధికి దోహదపడే దీర్ఘకాలిక ప్రణాళికగా నిలుస్తోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ప్రారంభమైన ఈ యత్నం, అమలులోనూ అదే వేగం కొనసాగితే ఖమ్మం భవిష్యత్తుకు కొత్త దిశను చూపనుంది.

# అస్తవ్యస్తంగా కేకే కమిటీ విధి విధానాలు

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు**

**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 23(మనం న్యూస్):** కేకే కమిటీ విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కొంతమందికి ప్రోత్సాహంగా మరి కొందరికి మానసిక క్షోభ గురి చేసే విధంగా ఉందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ఫలితమే ఈ కేకే కమిటీ నిర్మాణమన్నారు. ఆ కమిటీకి కాలపరిమితి , చట్టబద్ధత ఉండాలని కమిటీని గుర్తించే విధానం కూడా ఏ బి సి గా గుర్తించి ఏ క్యాటగిరిలో సకల సమ్మె ఉద్యమంలో పాల్గొన్న వారిలో వికలాంగులు , ఉద్యమకారులు ఉండాలన్నారు. బి క్యాటగిరిలో జైలు జీవితం అనుభవించిన వాళ్లు , కేసులు ఉన్నా వాళ్లు, సి క్యాటగిరిలో బైండెవరు కేసులు, ఉద్యమ సంఘం నాయకులు, ఫోటో వీడియో క్లిప్పింగులు, ఆడియో వీడియో క్లిప్పింగులు బట్టి గుర్తించి జీవో రిలీజ్ చేయాలన్నారు. ఉద్యమకారులు అందరికి న్యాయం చేయాలని, ఏసి రూములలో కూర్చుని మాట్లాడుకోవడం కాదు డైరెక్ట్ గా ఉద్యమ నేతలు దగ్గరికి వెళ్లి అభిప్రాయ సేకరణ చేసి నిక్కర్షయిన ఉద్యమకారులను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. . తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు , ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ , 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం పది లక్షలు,సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు 5% వారికి లేకపోతే వారి కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ , ఖమ్మం జిల్లా కమిటీ , నియోజకవర్గ కమిటీ లు వేశారు. ఈ



కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం, వైస్ చైర్మన్ బచ్చల పద్మాచారి, వర్కింగ్ చైర్మన్ బత్తినీ మధు గౌడ్, కోఆర్డినేటర్గా కోడిరెక్క ఉమాశంకర్, కో చైర్మన్ గా లింగన బోయిన సతీష్,బాలిని భాస్కర్ రెడ్డి, బొబ్బిలి భరత్ చంద్ర, బురాన్, ఆసిఫ్, మోత్కురి వెంకటాచారి, గాజుల రవి కుమార్, కామన అనంత లక్ష్మి, నల్ల స్వరూప రెడ్డి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి కాంపౌండ్ వంతెనపై ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** నగరంలో గల చర్చి కంపౌండ్ వంతెన మరమ్మత్తుల నేపథ్యంలో వన్ వే లో రాకపోకలు కొనసాగుతాయని, కాబట్టి ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఎన్టీఆర్ సర్కిల్ లో గల ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లో మినహా మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వాహనాల రద్దీ తక్కువ వుండే ప్రాంతాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. సిగ్నల్ పాయింట్ల వద్ద యధావిధిగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

# గిరిజన గ్రామాలలో ఇసుక చిచ్చు

**–ఇష్టానుసారంగా అనుమతులు**
**–పర్యవేక్షణ శూన్యం**
**–దళారుల రంగ ప్రవేశంతో గొడవలు**
**–రెండుగా చీలిన గ్రామాలు**
**– తరచూ పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్న వైనం**

**చర్ల, ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** పచ్చటి పల్లెల్లో ఇసుక చిచ్చురేపుతోంది. నిన్నటి వరకు ఒకరికొకరు కలసిమెలసి జీవించిన గిరిజనం నేడు జుట్టుజుట్టూ పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చింది. దీనికంతటికి కారణంగా ఇసుక రీచ్ లే. జిల్లా లోని ఇసుక సొసైటి, టిజిఎండిసి అదికారులు తమకు కావాల్సినంత లంచం తీసుకొని ఇబ్బడి ముబ్బడిగా సొసైటీలను రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు ర్యాంపులకు అనుమతులను ఇస్తూ గిరిజనుల మద్యలో అగ్నికి ఆజ్యం పోస్తున్నారు. ఇసుక రీచ్ ల కారణంగా అన్నదమ్ముల వలే ఉన్న గ్రామస్తులు రెండు వర్గాలుగా చీలిపోయి గొడవలకు దిగి పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతుండటంతో పోలీస్ అదికారులకు తలనొప్పిగా మారింది.

చర్ల మండలంలో గోదావరి నదీ పరీవాహక ప్రాంతం సుమారు 30 కిలోమీటర్ల మేర ఉంటుంది. దీంతో ఇసుక కాంట్రాక్టర్ల కన్ను ఇక్కడి గోదావరి నదిపై పడింది. ఈ ప్రాంతం షెడ్యూల్ ఏరియా కావడం, పీసా చట్టం అమలులో ఉండటంతో మొదట్లో ప్రభుత్వం మహిళా సొసైటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా ఇసుక అమ్మకాలను సాగించి ఆదాయం కల్పించాలని నిర్ణయించింది. కాంట్రాక్టర్లు పరివాహక ప్రాంత గ్రామాలలో గల గిరిజనులను ఏకంచేసి సొసైటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా ఇసుక తోలకాలను సాగించేవారు. పదేళ్ల క్రితం ఈ ప్రక్రియ ప్రారంబించిన సమయంలో మండలంలో రెండు, మూడు ఇసుక రీచ్ లు మాత్రమే ఉండేవి. రీచ్ ల ద్వారా వచ్చే ఆదాయం సొసైటీ సభ్యులకు సమపాళ్లలో ప్రభుత్వం అందించేది. ఈ లోగా బిఆర్ఎస్ ప్రభుత్వం దుమ్ముగూడెం మండలంలో సీతమ్మసాగర్ బహుళార్దక ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టింది. ఈ ప్రాజెక్టు కు దిగువన ఉన్న చర్ల మండలంలోని 30 కిలోమీటర్ల పరిదిలో ఇసుక డీ సిల్టింగ్ కు అనుమతులను ఇచ్చింది. అసలు కథ అంతా ఇక్కడి నుండే మొదలయింది. గోదావరి నదిని ఆనుకొని రెవిన్యూ భూములు ఉంటే చాలు ఇబ్బడి ముబ్బడిగా సొసైటీ ల ఏర్పాటు రీచ్ లకు అనుమతులను ఇచ్చి అక్రమాల జాతరకు తెరలేపారు. రెవిన్యూ గ్రామానికి సంభందించిన సొసైటీని ఏర్పాటు చేసి వారికి డీ సిల్టింగ్ ద్వారా ఇసుక తీసే బాద్యతను అప్పగించిన అదికారులు భారీగా నగదు పోగేసుకున్నారు. ఒక్కో గ్రామానికి ఒక్క సొసైటీకి అనుమతి ఇవ్వాల్సి





ఉండగా కాసులకు కక్కుర్తిపడి ఒక్కో గ్రామంలో రెండు మూడు ఇసుల సొసైటీలను రిజిస్ట్రేషన్ చేసి గిరిజనుల నడుమ చిచ్చుపెట్టారు. ఇసుక సొసైటీ రిజిస్ట్రేషన్ అదికారులు, మైనింగ్ అదికారుల తీరుతో నేను చర్ల మండలంలోని పలు గ్రామాలు రెండు వర్గాలుగా చీలిపోయి కయ్యానికి కాలుదువ్వుతున్నారు. వీరికి అదికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కొమ్ము కాయడంతో గ్రామాలలో శాంతి భద్రతల సమస్య తలెత్తుతోంది. తమదే అసలైన సొసైటీ అంటూ గ్రామంలో రిజిస్ట్రేషన్ అయిన రెండు వర్గాలకు చెందిన గిరిజనులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటుంన్నారు. చర్ల మండలంలోని ఆర్ కొత్తగూడెం, దానవాయిపేట, శివలింగాపురం, సత్య నారాయణపురం, కలివేరు, గొమ్ముగూడెం, కొత్తపల్లి, గొంపల్లి, బిఎస్ రామయ్య నగర్, మొగళ్లపల్లి, సుబ్బంపేట, కొయ్యూరు, చీమలపాడు, సుందరయ్య కాలని, గొల్లగూడెం ఇలా ఏ గ్రామంలో చూసినా ఇసుక రీచ్ ల కారణంగా గిరిజనులు రెండు వర్గాలుగా చీలిపోయి తరచూ ఘర్షణలు పడుతున్నారు. తమదే అసలైన సొసైటీ తమకే ఇసుక రీచ్ అనుమతులు ఇవ్వాలంటూ గొడవలకు దిగి అదికారులపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇటీవల కలివేరు, బిఎస్ రామయ్య నగర్, దానవాయిపేట, మొగళ్లపల్లి ఇసుక సొసైటీ సభ్యులు జిల్లా కేంద్రంకు తరలివెల్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. తమకే ఇసుక రీచ్ నిర్వహణ బాద్యత అప్పగించాలంటూ కలెక్టర్ పై వత్తిడి చేసే ప్రయత్నం చేసారు. ఆందోళన చేసేది, గొడవలు పడేది గిరిజనులయినా వారి వెనుక ఉండి నడిపించేది మాత్రం గిరిజనేతరులైన రేజింగ్ కాంట్రాక్టర్ లు, మద్యవర్తులే అన్నది ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. ఆదివాసీ మహిళలకు ఉపాది కల్పించేందుకు ఇసుక రీచ్ లను మంజూరు చేసామని తరచూ ప్రకటనలు ఇచ్చే జిల్లా ఉన్నతాదికారులకు ఈ విషయం తెలిసినా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. గిరిజనేతర కాంట్రాక్టర్ ల వెనుక మంత్రులు, ఎంపిలు, ఎంఎల్ఏ లు ఉండటమే దీనికంతటికీ కారణమనే ఆరోపణలు ఉన్నాయి. ఇసుక సొసైటీ అదికారుల ధనదాహం కారణంగా గ్రామాలు రెండుగా చీలిపోయి ఘర్షణలు పడుతుండటం పోలీస్ లకు తలనొప్పిగా మారింది. తరచూ గొడవలు పడుతుండటంతో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. ఇక్కడి ఇసుక వ్యవహారం వారికి కత్తిమీద సాములా మారింది. ఇప్పటికయినా అదికారులు చొరవ చూపి ఇబ్బడి ముబ్బడిగా సొసైటీల నమోదు, రీచ్ లకు అనుమతులను మంజూరు చేయకుండా గిరిజనులను సమన్వయ పరిచి వివాదాలు పరిష్కరించకుంటే ఏజెన్సీలో శాంతిభద్రతల సమస్య తలనొప్పిగా మారే ప్రమాదం పొంచిఉంది.

# జిల్లాలో ఆహార భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు

**– జిల్లా ఆహార భద్రత అధికారి శరత్**
**– నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23 (మనంప్రతినిధి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆహార భద్రత శాఖ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆహార భద్రత అధికారి శరత్ ఒక ప్రకటన లో తెలిపారు. అక్టోబర్ 2025 నుండి ఇప్పటివరకు జిల్లాలోని మణుగూరు, చెర్ల, దుమ్ముగూడెం, అశ్వారావుపేట, అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపహాడ్, పాల్వంచ తదితర మండలాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు, స్వీట్స్ షాపులు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ తనిఖీలలో భాగంగా వివిధ ఆహార పదార్థాలపై సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపిస్తున్నామని తెలిపారు. ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘించిన 42 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించామని పేర్కొన్నారు. లోపాలు గుర్తించిన సంస్థలకు ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేసి, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కఠినంగా ఆదేశించామని వెల్లడించారు.ప్రజల ఆరోగ్య విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఆయన, జిల్లాలోని అన్ని ఆహార విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. 2025 అక్టోబర్ నుండి ఎన్ఫోర్స్మెంట్ సాంపిల్స్ – 70, సర్వైలెన్స్ సాంపిల్స్ – 105, మొత్తం తనిఖీలు (ఎఫ్ ఓ ఎస్ సి ఓ ఎస్) – 210, నాణ్యత లోపం కేసులు – 21, అసురక్షిత ఆహార కేసులు – 9, లైసెన్స్ మేళాలు – 3, జారీ చేసిన లైసెన్సులు – 111
జారీ చేసిన రిజిస్ట్రేషన్లు – 343, ఇంప్రూవ్మెంట్ నోటీసులు – 15
పరిష్కరించిన కేసులు – 12, ప్రత్యేక డ్రైవ్స్ – 6, వసూలు చేసిన జరిమానా – 53 వేల రూపాయలని శరత్ తెలిపారు. ప్రజలు కూడా ఆహార భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని శరత్ కోరారు. ఎక్కడైనా అశుభ్రత, కల్తీ లేదా నాణ్యతలేని ఆహారం విక్రయం జరుగుతున్నట్లు గమనించినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం ( ఐడిఓసి)లో కార్యాలయంలోని ఆహార భద్రత కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందుబాటులో ఉండేలా ఆహార భద్రత శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

# గొంతు క్యాన్సర్‌కు రేడియేషన్ థెరపీ

## యశోద హాస్పిటల్‌లో అరుదైన చికిత్స





**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** గొంతు క్యాన్సర్‌కు రేడియేషన్ థెరపీ ద్వారా అరుదైన చికిత్స చేసినట్లు హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ డాక్టర్ ప్రదీప్ కారుమంచి పేర్కొన్నారు .ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

ఖమ్మం ప్రాంతానికి చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించింది. అక్కడి వైద్యులు యంఆర్ఎల్ఐఎన్ఏసి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరంతో అరుదైన శాస్త్ర చికిత్స అందించారు. ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు. ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ(శ్వాసనాళికను తెరవడం) చేశారు. తదుపరి పరీక్షలలో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్సు) వ్యాపించి, అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలింది. అంతటి వృద్ధాప్యం, బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో , ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని, నయం చేయడం కష్టమని భావించారు. సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది. మొదట ఆమెను ఐసియులో స్థిరీకరించి, క్యాన్సర్ను నిర్ధారించడానికి పిఈటిసిటి స్కాన్, బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించారు. ఆమె వయస్సు, ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని కొంచెం సైడ్‌కి తరలించారు. ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు. ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారు. చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారు. మెదడు కణితులు, ప్రోస్టేట్, ఊపిరితిత్తులు, కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స ఉందని డాక్టర్ ప్రదీప్ తెలిపారు. ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం, రోగి ఒత్తిడిని తగ్గించడం, దుష్ప్రభావాలు లేకుండా చేయడం, అన్ని వయసుల వారికి సురక్షితం, 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చని తెలిపారు. ఎంఆర్ ఎల్ఐఎన్ఏసితో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగు వేసిందన్నారు. ఈ సాంకేతికత కచ్చితత్వం, భద్రతను మెరుగుపరచడమే కాకుండా ఒకప్పుడు నయం చేయడం అసాధ్యం అని భావించిన క్యాన్సర్లకు చికిత్స చేయడం ద్వారా రోగులకు ఆశను కూడా ఇస్తుందన్నారు. భారతదేశంలో ఎంఆర్ ఎల్ఐఎన్ఏసికు మార్గదర్శకులుగా నిలవడం ఆంకాలజీలో ఒక గొప్ప ముందడుగును సూచిస్తుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ వినీత్ ఇలాపురం, శ్రీధర్ రావు, బాలకృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

# స్నేహ పరిమళాల పూదండ 'మై డియర్ ఫ్రెండ్'

ఖమ్మం జిల్లాలో మోమినాన్ ప్రభుత్వ పాఠశాల బాల సాహిత్య పతాకాన్ని రెపరెపలాడిస్తూ ఎగరేస్తుందనడంలో అతిశయోక్తి లేదు .అందుకు కారణం తెలుగు ఉపాధ్యాయులు సయ్యద్ షఫీ. గత ఎనిమిదేళ్లుగా ప్రతి సంవత్సరం తను పనిచేసే పాఠశాల నుండి బాల సాహిత్య సంకలనాలు వెలువరిస్తున్నారు .షఫీ కృషికి ఎంతోమంది దాతలు సహకరించడం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన సంగతి. అంతేకాదు షఫీ స్వయంగా 'కథలండొొయ్.. కథలు' 2018 లో ,'ఎలనీరు '2020 లో కవితలు ,'గగనంలో గాలిపటం ' 2020 లో కథలు రాసి బాలసాహిత్య వికాసానికి బాటలు వేస్తున్నారు .ఆయన సంపాదకత్వంలో మోమినాన్ హై స్కూల్ విద్యార్థులు రాసిన ఆత్మకథల సంకలనమే ' మై డియర్ ఫ్రెండ్'. 50 పేజీలు ఉన్న ఈ పుస్తకంలో పది ఆత్మకథలు రాసిన వారందరూ బాలికలు కావడం చెప్పుకోదగ్గ విషయం.




మానవ జీవితంలో బాల్యాన్ని మించిన ఇంద్రధనస్సు ఇంకొకటి లేదు ఉండదు. అమ్మ తినిపించిన గోరుముద్దైన ,నాన్న నేర్పిన నడవడైనా ,బడిలోని చదువు అయినా ,ఆటైనా పాటైనా అద్భుతమే .వీటన్నిటిని మించినది పాఠశాల దశలోని స్నేహమాధుర్యం. అందుకే దాశరధి కృష్ణమాచార్యులు గారు

తైలాలు లేకుండా వెలిగేటి దీపం
విద్యుత్తు లేకుండా వెలిగేటి దీపం
ఎప్పుడూ నిలిచేటి దీపం
నిజమైన దీపం మా స్నేహ దీపం
అని వర్ణించారు

అక్షరాల ఇట్టి స్నేహ బంధాలను గురించి ఆత్మకథలుగా తమ భావాలను వ్యక్తీకరించారు బాల రచయిత్రులు .తెలుగు సాహిత్యంలో ఆత్మకథ ప్రక్రియకు ప్రత్యేక స్థానం ఉంది. కందుకూరి ,చిలకమర్తి, కపిలవాయి లింగమూర్తి, సామల సదాశివ ,దాశరధి రంగాచార్య, సంగెం లక్ష్మీబాయి వంటి వారు తమ ఆత్మకథలతో కీర్తి గడించారు. ఆ పరంపరలో ఈ చిన్నారులు పాఠశాల దశలోని తమ స్నేహం గురించి ,నిరంతర మమతల మాధుర్యం గురించి రాయడమే ఈ సంపుటికి ఔన్నత్యం .

బూర్గుల సాత్విక రాసిన' దోస్త్ మేరా దోస్త్ ' మతాతీత స్నేహాన్ని తెలిపిన కథ .మంచి స్నేహితులు మనకు ఎప్పుడూ ఆటలలో ,పాటలలో తోడుంటారు .అన్ని విషయాలలో అండగా ఉండి భరోసానిచ్చే అన్నయ్యల వంటి ఫ్రెండ్స్ ఉండటం అదృష్టం అని సాత్విక అభిప్రాయం .

ఎం .సాయి శ్రీ రాసిన 'రియల్ ఫ్రెండ్ ' కథ సుఖదుఃఖాలను పంచుకునే వారే బెస్ట్ ఫ్రెండ్స్ అవుతారని తెలిపిన ఆత్మకథ. మోమినాన్ స్కూల్లో తన స్నేహితురాలు అరీనా తో గడిపిన మధుర క్షణాలను అనుభవాలను చిత్రించిన కథ. ఇది కాలం మారినా మారనిది స్నేహమేనని తెలపటం ఆలోచనత్మకం .

'సోల్ మేట్ 'కథలో కొచ్చెర్ల వర్ష స్నేహం లోని కోపతాపాలను, మంచి చెడులను పట్టి చూపింది. మంచి వారితో స్నేహం ప్రగతి బాటలో నడిపిస్తుందని, పాఠశాలలో నిర్వహించే వివిధ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తుందని రచయిత్రి అభిప్రాయం.

ఎడమకంటి సాయి స్నేహ రాసిన 'స్పెషల్ ఫ్రెండ్' కథ జీవితంలో గొప్పగా ఎదగటానికి స్నేహం దారి చూపిస్తుందని చెప్పిన కథ. బాగా చదవడం, మూగజీవులను ఆదరించడం, మొక్కల సంరక్షణ వంటి లక్షణాలను కలిగిన మంచి స్నేహితురాలు ఉండడం తన అదృష్టమని కథకురాలు చెప్తుంది .ఒకరినొకరు సరిగా అర్థం చేసుకోవడమే నిజమైన స్నేహం అని సాయి స్నేహ భావించింది .

'ఫ్రెండ్ అక్క' అనే కథలో ఎం.డి .లాస్య తన పెద్దమనసును చూపించింది .తన పిన్ని కూతురు అక్క అయినా అంతకుమించి మంచి స్నేహితురాలని చెప్పింది. చదువు మీద శ్రద్ధ లేని తనను చిన్న అబద్ధంతో చదువుకునేలా చేయడం వంటి సంగతులు స్నేహస్ఫూర్తిని చాటినాయి .

సయ్యద్ అమ్రిన్ నస్రా రాసిన 'సాసుమా'కథ స్నేహంలోని గొప్పదనాన్ని వివరించిన ఆత్మకథ. స్నేహం చేయడానికి వయస్సు ,రంగు ,కులం, డబ్బు వంటివి అవసరం లేదని ప్రతివారు జీవితం చివర వరకు స్నేహాన్ని విడిచి పెట్టరాదని చెప్పిన కథ ఇది .

ఎం .మహిమాదేవి రాసిన 'లాంగ్ లీవ్ ఫ్రెండ్ షిప్ ' లో ఇగోలు లేని స్నేహం తమదని మేఘన తో స్నేహం తీయని అనుభవాలు మిగిలించిందని తెలిపింది. స్నేహితురాలు మేఘన వల్ల సహనం ,ధైర్యం వంటి విషయాలను అలవర్చుకున్నట్లు ప్రకటించింది .

మద్దెల శ్రీ నిత్య రాసిన' లైక్ మైండ్స్' పక్షులు జంతువుల పట్ల ఆపేక్షను పెంచిన స్నేహం గురించి రాసిన కథ .ఎం.డి. ఆయేషా సాదియా రాసిన 'జాన్ జిగిరి దోస్త్' స్నేహితుల మధ్య గిల్లికజ్జాలను, సరదాలను ఆటపాటలను ప్రస్తావించిన కథ .

ఎం.డి.షమా పర్వీన్ రాసిన 'మై డియర్ ఫ్రెండ్' కథ కాలం మారిన, తరగతులు మారిన మా స్నేహం మాత్రం మారలేదు అంటుంది. నేను ఉన్నాను అనే ధైర్యం ఇచ్చే స్నేహం గొప్పదని, చదువులోనూ క్రమశిక్షణలోనూ ,మాటల్లోనూ ఎప్పుడు ఎలా ప్రవర్తించాలో తెలిపే స్నేహితురాలు ఉండడం తన అదృష్టంగా భావించటం ప్రశంసనీయ విషయం. ఎదిగి ఎదగని వయసులలో తెలిసి తెలియని తనంలో పాఠశాలలో చిగురించే స్నేహాలు మధుర జ్ఞాపకాలుగా మిగిలితే అది 'మై డియర్ ఫ్రెండ్'. సృష్టిలో తీయనిది స్నేహమేనోయి అని చాటిన పది ఆత్మకథలు పిల్లల అంతరంగ అనుభవాలు. వర్తమానంలో ఇంటా బయట వారికి ఎదురైన సమస్యలు, సవాళ్లు ,సంఘర్షణలను బాల రచయిత్రులు సందర్భోచితంగా ప్రస్తావించడం ఈ సంకలనానికి నిండుదానాన్ని సంతరించి పెట్టింది. మంచి మిత్రులు ఉత్తమ వ్యక్తిత్వంతో విశాల భావాలను పెంపొందిస్తారని ఈ ఆత్మకథలు నిరూపించాయి. ఈ పుస్తకం అందుబాటులో ఉన్న పాఠశాలలోని విద్యార్థులు చదివి వారు కూడా ఆత్మ కథలు రాస్తారని ఆశిస్తున్నాను.



**– డాక్టర్ కొల్లు వెంకటేశ్వరరావు**
**తెలుగు ఉపాధ్యాయుడు, ఖమ్మం**
**సెల్ : 9866485039**

# ప్రతి గురువారం ప్రజాదర్బార్

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ప్రతి గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో గురువారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తొలుత ఇటీవల మృతిచెందిన నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్‌కు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ సతీమణి గౌసియా హుస్సేనికి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతికి సంతాపం తెలిపారు. అనంతరం నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో ప్రతి గడపకు చేరవేసే కార్యక్రమం తీసుకోవాలన్నారు. కార్యవర్గ కమిటీ సభ్యులు అందరూ క్రమశిక్షణతో జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని కోరారు. కార్యవర్గ సభ్యులకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానన్నారు. అన్ని మండలాలలో మండల అధ్యక్షులతో కలిసి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం, ఇతర కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో రానున్న జెడ్ పి టి సి, ఎంపిటిసి ఎన్నికలకు సమాయత్తం కావాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్‌టిసి కార్మికులు చేసిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిందన్నారు. ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికుల పట్ల సానుకూల దృక్పథంతో ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇపుడిపుడే సంస్థ తన కాళ్ళ మీద నిలబడుతున్న తరుణములో ఉద్యోగులు సమ్మె చేయడం అటు ఆర్ టి సి సంస్థకు, ఇటు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉందన్నారు. ఒకప్పుడు అనేక ఆర్థిక పరిపాలన ఇబ్బందులు ఎదుర్కొన్న టిజిఎస్ ఆర్‌టిసి నేడు ప్రభుత్వ సహకారం, కార్మికుల అంకిత భావం కష్టపడే నైజం వల్ల ఒక బలమైన ప్రజా సంస్థగా ఎదిగిందని అన్నారు. ఇటువంటి తరుణములో కార్మికులు సమ్మెపై పునరాలోచించుకోవాలని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి (వైశాఖ శుక్ల పక్ష దశమి తిథి ఏప్రిల్ 26) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పండుగల దినోత్సవంగా జి. ఓ. జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, మలీదు హైమావతి, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాపా సుధాకర్, కళ్లెం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కిలారి అనిల్ కుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కంచర్ల వెంకట నర్సయ్య, రామసహాయం హరిత రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, దొడ్డా పుల్లయ్య, బానోతు రామమూర్తి, కమటాల రేణుక, కొప్పుల ప్రభావతి రెడ్డి, మహమ్మద్ హఫీజుద్దీన్, పుచ్చకాయల సోమిరెడ్డి, గోవింద్ శ్రీనివాస్ అధికార ప్రతినిధులు కలవకుంట్ల గోపాలరావు, కర్నాటి రామారావు, పమ్మి అశోక్, బచ్చలకూర నాగరాజు, గంగిశెట్టి ప్రసాద్, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు

## ఖమ్మం డిపో ఎదుట ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సంఘీభావం

**ఖమ్మం, ఏప్రిల్ 23(మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ప్రకటించారు. గురువారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది వద్దకు ఆయన వెళ్లి వారితో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. కార్మికులు అడుగుతున్న డిమాండ్లు అత్యంత న్యాయమైనవన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న వేతన సవరణ బకాయిలను వెంటనే చెల్లించాలని' డిమాండ్ చేశారు. కార్మికుల పొట్ట కొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ఊరుకోబోమని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి వెన్నుముకగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, నాయకులు ఉప్పల వెంకటరమణ, ముత్యాల వెంకటప్పారావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు మహమ్మద్ రఫ, చామకూరి రాజు, లింగనబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డీస్ కళ్యాణ మండపం శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### – అతిథిలుగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**మణుగూరు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని రైల్వే స్టేషన్ తోగ్గుడెం రోడ్ వద్ద నిర్మించబడనున్న రెడ్డీస్ కళ్యాణ మండపంకు గురువారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి దిశగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని, కళ్యాణ మండపం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి వేదిక లభిస్తుందని పేర్కొన్నారు. సమాఖ్య సభ్యులను అభినందిస్తూ, భవనం నిర్మాణం నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమాజ ఐక్యతకు, సామూహిక కార్యక్రమాలకు ఈ కళ్యాణ మండపం ఒక కేంద్రంగా నిలుస్తుందని, ప్రజలకు



అందుబాటులో ఉండే విధంగా అన్ని సదుపాయాలతో నిర్మించాలని ఆకాంక్షించారు. రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య చేపట్టిన ఈ శుభకార్యాన్ని అభినందిస్తూ, నిర్మాణ పనులకు తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి సి సి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న , సమాఖ్య ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలి

### -- బూర్గంపాడులో ఎంపీపీఎస్, కేజీబీవీ పాఠశాలలను తనిఖీ
### –జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగలక్ష్మి



**బూర్గంపాడు, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారిణి బి. నాగలక్ష్మి గురువారం బూర్గంపాడు మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్–2 ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె సందర్శించి, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. బూర్గంపాడులోని ఎంపీపీఎస్–2 పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో డీఈఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రగతి నివేదికలను (ప్రోగ్రెస్ రిపోర్ట్) అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులు బోధనలో నాణ్యతను పెంచాలని సూచించారు. అనంతరం కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన డీఈఓ, పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ రూమ్ మరియు మరుగుదొడ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పాఠశాల పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవి నేపథ్యంలో విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎస్.ఓ.ను ఆదేశించారు. ఈ పర్యటనలో మండల విద్యాశాఖ అధికారి ఎం. ఎదు సింహరాజు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శేషగిరిరావు, కేజీబీవీ ఎస్.ఓ. సుశీల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముత్తయ్యకు, జిల్లా కార్యదర్శి ఎస్.కె ఖదీర్ కు ఘన సన్మానం

### – పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**గుండాల,ఏప్రిల్ 23(మనం న్యూస్):** పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నియమితులైన ముత్తయ్య,కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఎస్.కె ఖదీర్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం పార్టీ పట్ల వారి అంకితభావం నిబద్ధతను గౌరవించడం జరిగింది. పార్టీ బలపడడానికి వీరి పాత్ర ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



వాంకుడోత్ బికోజి ,పుష్పరాజు బొంగు చంద్రశేఖర్, గుండాల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొబ్బిలి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలి

### – యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**మణుగూరు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ మణుగూరు మండల యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని దైవసేవకులు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత క్రైస్తవులు సామాజిక, ఆర్థిక పరంగా వెనుకబడిన వర్గంగా ఉన్నప్పటికీ, ఎస్సీ హోదా లేక ప్రభుత్వ పథకాల లబ్ధి పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. వారికి తక్షణమే ఎస్సీ హోదా కల్పించి సమాన హక్కులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రెవ. బి. విజ్ఞానరావు, ఉపాధ్యక్షుడు రెవ. జె. శ్యామ్, కార్యదర్శి పాస్టర్ సామ్యూల్‌రాజ్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ ఇర్పా రవి జాన్సన్, ఖజాంచి పాస్టర్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ పెద్దలారా సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

### –కార్మికులుగా కాంట్రాక్టు కార్మిక జేఏసీ హెచ్చరిక

**బూర్గంపాడు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** 29 రోజులుగా ఎండను సైతం లెక్కచేయకుండా టెంటు కింద సమస్యల పరిష్కారం కోసం రిలేదీక్షలు చేపడుతున్నాం...ఐటీసీ పెద్దలారా ఇప్పటికైనా కార్మిక సమస్యలను పరిష్కరించండి... లేదంటే సమ్మె తప్పదు... కార్మికులుగా హెచ్చరిస్తున్నామంటూ



కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ.యాకూబ్పాషా, బల్లెం నాగయ్యలు ఐటీసీ యాజమాన్య వైఖరిపై మండిపడ్డారు. గురువారం రిలేదీక్షల్లో శీరపు శ్రీకాంతరెడ్డి, రామిశెట్టి లక్ష్మి, బోళ్ల సమ్మక్క, పత్రా సుమిత్ర, గంధం సిరి, సోమందుల నీలిమలు పాల్గొనగా బీఆర్టీయూ జనరల్ సెక్రటరీ షేక్ అజీమ్, సీఐటీయూ జనరల్ సెక్రటరీ మల్లికంటి వెంకటేశ్వర్లు బీఎంఎస్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్లు దీక్షా శిబిరం వద్దకు వచ్చి కార్మికులకు పూలమాల వేసి దీక్ష చేస్తున్న కార్మికుల పోరాటానికి అండగా ఉంటామని తమ సంపూర్ణ । మద్దతు కార్మికులకు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కాంట్రాక్టు కార్మిక జేఏసీ నాయకులతో ఐటీసీ యాజమాన్యం తక్షణం చర్చలు జరపాలని, చర్చలు జరిపే విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్మికుల ఆగ్రహజ్వాలకు యాజమాన్యం మసికాక తప్పదని, ఇప్పటికైనా యాజమాన్యం చర్చలకు పిలవకపోయినా, సమస్యలు పరిష్కరించకపోయినా సమ్మెకు దిగుతామని..ఇది కార్మికులుగా మా హెచ్చరిక అంటూ యాజమాన్య వైఖరిని ఖండించారు. తక్షణమే ఐటీసీ యాజమాన్యం తన వైఖరి మార్చుకుని జేఏసీతో చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు చుక్కపల్లి బాలాజీ, ఆకిని సర్వేశ్వరరావు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

### –కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో నల్లమాస్కులు ధరించి మౌనప్రదర్శన

**బూర్గంపాడు, ఏప్రిల్ 23(మనం న్యూస్):** ఐటీసీ యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడి అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, వేతన ఒప్పంద పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక జేఏసీ కన్వీనర్, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి ఆధ్వర్యంలో ఐటీసీ కర్మాగారంలో అడ్మిన్ బ్లాక్ వద్ద కార్మికులు మూతికి నల్ల మాస్కులు ధరించి పెద్ద ఎత్తున మౌన ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ వేతన ఒప్పంద పెండింగ్ సమస్యలు అలాగే ఉన్నాయని, 14వ వేతన ఒప్పందంలో జాప్యం జరుగుతుందని దీనికి ఐటీసీ యాజమాన్యం, గుర్తింపు సంఘం నిర్లక్ష్య వైఖరే కారణమన్నారు. త్వరితగతిన కార్మికులకు రూ.22 వేల వేతన ప్యాకేజీ, వందశాతం అన్లిమిటెడ్ మెడికల్, బదిలీలందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఆమోదయోగ్యమైన వేతన సదుపాయం కల్పించాలని తదితర అంశాలపై కార్మికులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. గుర్తింపు సంఘంతో పాటు ఐటీసీ యాజమాన్యం కార్మికులకు మంచి వేతన ఒప్పందం చేయకపోతే కార్మిక జేఏసీ మున్ముందు తీసుకునే నిర్ణయాలకు యాజమాన్యం, గుర్తింపు సంఘాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాబోయే కాలంలో కార్మిక జేఏసీ సమస్యల పరిష్కారం కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తుందని, ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించి వేతన ఒప్పందం లో మెరుగైన ప్యాకేజీ తీసుకురావాలని,



లోనివక్షంలో జేఏసీతో కలిసివస్తే మంచి వేతన ఒప్పందం చేయడానికి సహకారం అందిస్తావ ఎన్నారు. ఈ మౌన ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.